పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 54 సోమవారం 25-5-2026 పేజీలు 12 వేల 5/-

## 60 రోజుల ఒప్పందం

**తాత్కాలిక శాంతి ఒప్పందాన్ని ఖరారు**
**చేసిన ఇరాన్-అమెరికా?**
**అందరితో చర్చించి నిర్ణయం తీసుకున్నామన్న డొనాల్డ్ ట్రంప్**
**శుద్ధి చేసిన యురే నియంను వదులుకోవడానికి ఇరాన్ అంగీకారం!**
**60 రోజులు హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధం**
**ఆ సమయంలో అణు ఒప్పందంపై ఇరు దేశాల మధ్య తదుపరి చర్చలు**
**అమెరికా మీడియా వెల్లడి.. అధికారికంగా స్పందించని ఇరాన్**




**వాషింగ్టన్, మే 24:** అమెరికా– ఇరాన్ మధ్య శాశ్వత శాంతి సంధిపై కీలక ముందడుగు పడినట్లు తెలుస్తోంది. యుద్ధానికి పూర్తిగా ముగింపు పలికేందుకు ముందుగా 60 రోజుల కాలానికి తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకోవాలని రెండు దేశాలు నిర్ణయించినట్లు సమాచారం. ఈ కాల్పుల విరమణ ఒప్పందంపై ఎంవోయూ ఖరారైనట్లు అమెరికా అధికారులు తెలిపారు. ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా విస్తృత సంప్రదింపుల తర్వాత ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందని శనివారం ప్రకటించారు. ఇజ్రాయెల్‌తోపాటు సౌదీ, ఈజిప్టు, ఖతార్, తుర్కియే, పాకిస్థాన్, జోర్డాన్, బహ్రెయిన్‌తో చర్చించిన తర్వాత ఈ ఒప్పందాన్ని ఖరారుచేసినట్లు వెల్లడించారు. అయితే ఈ విషయంలో తొందరపడబోమని ట్రంప్ అన్నారు. తనవద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు ఇచ్చేందుకు ఇరాన్ అంగీకరించిందని న్యూయార్క్ టైమ్స్ వార్తా సంస్థ తెలిపింది. ఈ తాత్కాలిక ఒప్పందం వార్తలపై ఇరాన్ అధికారికంగా స్పందించలేదు. ఆ దేశ వార్తా సంస్థ ఫార్స్ న్యూస్ మాత్రం ట్రంప్ ప్రకటన వాస్తవానికి చాలా దూరంగా ఉందని పేర్కొంది. ఒప్పందం కుదిరితే 30 రోజుల్లో హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలను యుద్ధానికి ముందునాటి పరిస్థితికి తీసుకొస్తామని ఇరాన్ మరో వార్తా సంస్థ టాస్మిన్ న్యూస్ తెలిపింది. కాగా, భారత పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో.. ఇరాన్‌పై విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించటంలో ప్రపంచంలో ఇరాన్‌ను మించిన దేశం మరొకటి లేదని ఆరోపించారు.

# వామ్మో వడదెబ్బ..

**రాష్ట్రంలో ఒక్కరోజే 42 మంది మృతి**
**ఒక్క ఉమ్మడి వరంగల్‌లోనే ఆదివారం17 మంది మరణం**
**ఉమ్మడి ఖమ్మంలో 10 మంది.. కరీంనగర్‌లో 8 మంది మృతి**
**నల్లగొండ జిల్లాలో ఐదుగురి కన్నుమూత**
**మూడు రోజుల్లో 100 మంది పైనే మృత్యువాత**
**పగలంతా ఎండ, వడగాలులు.. సాయంత్రం గాలివాన బీభత్సం**
**ఆదివారం పలు జిల్లాల్లో వర్షాలకు తడిసిన ధాన్యం, మక్కలు**
**హైదరాబాద్ సహా అనేక ప్రాంతాల్లో 43 డిగ్రీలకు పైగానే..**



హైదరాబాద్,మే 24
రాష్ట్రంలో భానుడి భగభగలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఎండవేడిమికి తాళలేక పిట్టల్లా రాలిపోతున్నారు. రోజూ పదుల సంఖ్యలో వడదెబ్బ మరణాలు నమోదవుతున్నాయి. గతకొద్ది రోజులుగా రాష్ట్రంలో రోజూ వడదెబ్బతో 30–40 మంది వరకు మరణిస్తున్నారు. ఆదివారం కూడా రాష్ట్రవ్యాప్తంగా 42 మంది వడదెబ్బతో మరణించారు. మరోవైపు వర్షాలు, పిడుగుపాట్లు కూడా ప్రాణాలు తీస్తున్నాయి. పగలంతా తీవ్రమైన ఎండలు, సాయంత్రం కాగానే విపరీతమైన గాలివాన భీభత్సం సృష్టిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఉదయం 8–9 గంటల నుంచే మాడు పగిలే వేడి కనిపిస్తోంది. ఆదివారం రాష్ట్రంలో అనేకచోట్ల 43 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమొదయ్యాయి. సాయంత్రం కురిసిన వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోని మక్కలు, వడ్లు తడిసిపోయాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పుల కొలిమిలా మారింది. జిల్లాలో ఆదివారం ఒక్కరోజే వడదెబ్బతో 17 మంది మరణించారు. వరంగల్ నగరంలోని ఉర్సు, కరీమాబాద్, ఎస్ఆర్ఆర్‌తోట ప్రాంతాలకు చెందిన ఆవునూరి రాజు (46), బేతి అశోక్ (55), చింతనూరి సరోజ(70), మైదం శ్రీను (55) వడదెబ్బతో మరణించినట్లు వారి కుటుంబసభ్యులు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన వీరగాని వీరమ్మ (84), కొత్త రామయ్య (86), తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన అత్తిలి రాము (60), టీక్యాతండాకు చెందిన జాటోత్ బీమోజీ (85), నాంచారిమడూరుకు చెందిన సోమ నారాయణ (65), కేసముద్రం స్టేషన్ బడితండాకు చెందిన అజ్మీరాలచ్యా (72), గూడూరు మండల కేంద్రంలోని చిట్యాల గడ్డకు చెందిన పాపాని ఎల్లమ్మ (68), తొర్రూరు పట్టణానికి చెందిన పైండ్ల నర్సయ్య (43), జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన తేలు పెద్ది మల్లవ్వ (70), వర్ధన్నపేటకు చెందిన చందు ఐలయ్య(88) వడ దెబ్బతో చనిపోయారు. శాయంపేట మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన కుక్కల సారయ్య(74) వడదెబ్బతో ఆయిల్‌పామ్ తోటలో మృతి చెందగా.. యజమాని తీరుపై ఆగ్రహించిన మృతుడి కుటుంబ సభ్యులు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో మొలుగూరి నర్సింహరాములు (62) గేదెలను మేతకు తీసుకెళ్లి ఎండకు అస్వస్థతకు గురై మృతిచెందాడు. పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో నూక సాంబయ్య (65) శనివారం వ్యవసాయ పనులకు వెళ్లి అస్వస్థతకు గురయ్యాడు. ఆదివారం ఉదయం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం వడదెబ్బతో 10 మంది చనిపోయారు. మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన కొరివి అచ్చయ్య(79), నేలకొండపల్లి మండలం మూటాపురం, నేలకొండపల్లికి చెందిన నంబూరి చిన నారాయణ(45), భీమాల వెంకటేశ్వర్లు (53), ఖమ్మం నగరంలోని పాతబస్టాండ్‌లో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఎండదెబ్బతో మృతి చెందాడు. కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన సాయి చరణ్(35), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడుకు చెందిన వంశీకృష్ణ(33), భద్రాచలంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన మాటూరి సావిత్రి (71), కండె వెంకన్న(42), చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామానికి చెందిన ఎన్.రజినీకాంత్ (36), ఖమ్మంలోని రామన్నపేటకు చెందిన గురజాల ఏడుకొండలు(50) వడదెబ్బతో ఆదివారం మృతి చెందారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆదివారం వడదెబ్బతో ఐదుగురు మరణించారు.

# ఉచిత విద్యుత్తు రద్దుకు కుట్ర

**కేసుల భయంతోనే మోదీకి రేవంత్ సరెండర్**
**వ్యవసాయం, ఇళ్లలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు నిర్ణయం**
**ప్రజల్లో ఉండే వారికే కార్పొరేషన్ ఎన్నికల్లో అవకాశం: కేటీఆర్**



హైదరాబాద్ సిటీ/గోల్నాక, మే 24
'కేసుల భయంతోనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి సరెండర్ అయ్యాడు. అందుకే రాష్ట్రంలో ప్రీ పెయిడ్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లకు మీటర్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును రద్దు చేసి అదానీ, అం బానీ వంటి ప్రీ పెయిడ్ సంస్థలకు అప్పగించే కుట్ర చేస్తున్నారు. ఈ నిర్ణయం అమలు కాక ముందే కాంగ్రెస్ ఫ్యూజ్‌లు పీకేయాలి, అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. 'నా బూతు.. నా భవిష్యత్తు' పేరిట అంబర్‌పేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి చీఫ్ మినిస్టర్(సీఎం) కాదు... కటింగ్ మాస్టర్ (సీఎం) అని కేటీఆర్ దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో నిర్మాణం చేపట్టి పూర్తయిన వంతెనలు, భవనాలకు జేబులో కత్తెర పెట్టుకొని ప్రారరంభిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరి ఇంట్లో ప్రస్తుతం ఉన్న కరెంటు మీటర్లు తొలగించి స్మార్ట్ మీటర్లు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని, మంత్రివర్గంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ మీటర్లు వస్తే.. మొబైల్ ఫోన్ల తరహాలో ముందే రీ చార్జ్ చేసుకొని.. బ్యాలెన్స్ మేరకు విద్యుత్ వినియోగించుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో కాంగ్రెస్ చేస్తోన్న కుట్రలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో మోదీ ఎంత ఒత్తిడి చేసినా.. రూ.30 వేల కోట్ల రుణం రాష్ట్ర ప్రభుత్వానికి ఆపినా.. కేసీఆర్ ఎదురించారే తప్ప.. మీటర్లు పెట్టేందుకు అంగీకరించలేదని పేర్కొన్నారు. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో అర్హుల ఓట్లు జాబితా నుంచి తొలగించకుండా జాగ్రత్తగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బీజేపీ వాళ్లు కొందరి ఓట్లు తొలగించే కుట్ర చేస్తారని, వారితో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. డిసెంబరు లేదా జనవరిలో కార్పొరేషన్ల ఎన్నికలు ఉండే అవకాశముందన్నారు. ఎమ్మెల్యేలు, పెద్ద నాయకుల చుట్టూ తిరగకుండా ప్రజల్లో ఉండి.. వారి సమస్యలపై పోరాడిన, సభ్యత్వ నమోదులో కీలకంగా వ్యవహరించిన వారికి సర్వేల ఆధారంగా పార్టీ టికెట్ ఇస్తామని కేటీఆర్ చెప్పారు.

## కొత్త ఉగ్రవాద సంస్థ కార్యకలాపాలు

**పోలీసు అధికారుల హత్యకు కుట్ర**
**రైతు డిస్కం ఎందుకు?**
**టీటీహెచ్ పేరుతో పాక్ నుంచి నిర్వహణ**



**న్యూఢిల్లీ, మే 24:** దేశంలో కొత్త ఉగ్రవాద సంస్థ ఒకటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్ గుర్తించింది. ఉగ్రవాదిగా మారిన గ్యాంగ్‌స్టర్ షహజాద్ భట్టి... తహరీక్ ఎ తాలిబన్ హిందుస్థాన్ (టీటీహెచ్) పేరుతో పాకిస్థాన్ నుంచి దీనిని నిర్వహిస్తున్నట్టు గమనించింది. తొలి కార్యక్రమం కింద ఢిల్లీ, ఫరీదాబాద్‌ల్లోని గోడలపై టీటీహెచ్ అని రాయాలంటూ ఢిల్లీకి చెందిన క్రిమినల్ సొహాయిల్‌కు షహజాద్ పురమాయించాడు. వాటి కింద 'ఎస్' అని రాయాలని కూడా సూచించాడు. అది షహజాద్ సంస్థ అని చెప్పుకొనేందుకే ఈ సూచన చేశాడు. పాక్ గూఢచారి సంస్థ ఐఎ?సఐ సహకారంతో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన పోలీసు అధికారుల హత్యకు కూడా కుట్ర పన్నాడు. ఇటీవల ఢిల్లీ పోలీసులు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నప్పుడు ఈ విషయం వెల్లడయింది. ఆ ముగ్గురు యూపీలోని ఓ పోలీసు అధికారిని నాటు తుపాకీతో చంపడానికి ప్రయత్నించడం గమనార్హం. పాకిస్థాన్‌కు చెందిన మరో ఇద్దరు ఉగ్రవాదులు అబిద్ జాట్, అజ్మల్ గుజ్జర్‌లు భట్టికి సహకారం అందిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.

# ఏడాదిలోపు మోదీ సర్కార్ పతనం!

**విధాన వైఫల్యం వల్లే ఆర్థిక సంక్షోభం**
**మైనారిటీల ముసుగులో కాదు.. ముస్లిం సమస్యలపై నేరుగా పోరాడండి**
**కాంగ్రెస్ ఆధ్వర్యంలో జూన్ 6న మైనారిటీ, ఎస్సీల ఉమ్మడి సదస్సు**
**భవిష్యత్‌లో హిందూ-ముస్లిం రాజకీయాలు ఉండవు**
**అసమానతలే జాతీయ సమస్యగా మారతాయ్: కాంగ్రెస్ నేత రాహుల్**
**బీజేపీ ఆగ్రహం.. విదేశీ శక్తులతో కలిసి కుట్ర చేస్తున్నారని ధ్వజం**



**న్యూఢిల్లీ, మే 24:**
కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇంకో ఏడాది కంటే మనుగడ సాగించజాలదని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో ఆర్థిక సంక్షోభానికి దాని విధాన వైఫల్యమే కారణమన్నారు. నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు కాంగ్రెస్ విశ్రమించదని స్పష్టంచేశారు. ఢిల్లీలో జరిగిన ఏఐసీసీ మైనారిటీ విభాగం సలహామండలి సమావేశంలో రాహుల్ మాట్లాడారు. 'మోదీ ప్రభుత్వం ఏడాదిలో కుప్పకూలుతుంది. దీనికి పెరుగుతున్న ఆర్థిక సంక్షోభం ఒక కారణం కానుంది. నీట్ పరీక్ష లీకేజీని నిరసిస్తూ దేశంలో యువత రోడ్లెక్కుతుంటే.. మోదీ ఇటలీ వెళ్లి రీల్స్ చేసుకుంటున్నారు. ఈ లీకేజీ లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేసింది. పలువురు విద్యార్థులు ప్రాణాలు కూడా కోల్పోయారు. దీనికి మోదీ బాధ్యత వహించలేదు. కనీసం విద్యామంత్రి ప్రధాన్‌ను కూడా తొలగించలేదు. ఈ విషయంలో అసలు స్పందించనేలేదు' అని ఆక్షేపించారు. దేశవ్యాప్తంగా ఈ లీకేజీపై నిరసనలు వ్యక్తమవుతున్నాయంటూ.. హైదరాబాద్‌లో ఎన్ఎస్‌యూఐ నేతృత్వంలో జరిగిన భారీ నిరసన ర్యాలీ వీడియోను రాహుల్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంతవరకూ, నీట్ వంటి ప్రశ్నపత్రాల లీకేజీలను నివారించడానికి ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసేంత వరకూ విశ్రమించం." అని పేర్కొన్నారు. కాగా.. ముస్లింలకు సంబంధించిన విషయాలను ప్రస్తావించేటప్పుడు.. మైనారిటీలంటూ విశాలమైన 'ముసుగు' వేయనక్కర్లేదని.. నేరుగా, బహిరంగంగా 'ముస్లిం'ల సమస్యలనే చెప్పి పోరాడాలని శనివారంనాటి సలహా కమిటీ భేటీలో రాహుల్ స్పష్టంచేశారు. ముస్లింలు, దళితులు, ఓబీసీలు, ఇతరులకు ఏదైనా అన్యాయం జరిగితే.. బాధిత వర్గం పేరు చెప్పడానికి సందేహించనవసరం లేదని స్పష్టంచేశారు. భవిష్యత్‌లో హిందూ–ముస్లిం రాజకీయాలు ఉండవని, పెరుగుతున్న అసమానతలు, ద్రవ్యోల్బణం ప్రధాన జాతీయ సమస్యగా మారతాయన్నారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల కోసం జూన్ 6న కాంగ్రెస్ మైనారిటీ, ఎస్సీల ఉమ్మడి సదస్సు నిర్వహిస్తుందని వెల్లడించారు. ఆర్థిక సవాళ్ల నుంచి జనం దృష్టి మరల్చేందుకు బీజేపీ, ఆర్ఎ?సఎస్ మతపరమైన విభజన తీసుకొస్తున్నాయని ఆరోపించారు. భవిష్యత్‌లో నిజమైన రాజకీయ పోటీ ధనికులు, పేదల మధ్యే ఉంటుందని చెప్పారు.

**ముస్లింలకు చేరువయ్యేందుకే..**

ముస్లింలకు చేరువయ్యేందుకే రాహుల్ 'ముస్లిం' సందేశం ఇచ్చారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. కేరళలో ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) మద్దతుతో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే అసోం ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన 19 అసెంబ్లీ స్థానాల్లో 18 మంది ముస్లింలే. ఈ నేపథ్యంలో తన పార్టీపై ముస్లిం ఓటర్లలో విశ్వాసం తిరిగి పాదుగొల్పడం కోసం రాహుల్ తాజా సందేశం ఇచ్చారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే వచ్చేఏడాది కీలక రాష్ట్రాలైన యూపీ, గుజరాత్, పంజాబ్‌తో పాటు ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ముస్లింలు, ఎస్సీలకు దగ్గరయ్యేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మక సమావేశాలు నిర్వహిస్తోందని.. ఒంటరి పోటీలకూ సిద్ధమవుతున్నట్లుగా ఉందంటున్నారు.

# మీ వీసా విధానంతోమాకు తీవ్ర నష్టం

**అమెరికా వీసా సంస్కరణలపై రుబియోతో విదేశాంగ మంత్రి జైశంకర్**



న్యూఢిల్లీ, మే 24: అమెరికా తన వీసా విధానంలో తీసుకొచ్చిన మార్పులతో భారతీయులు తీవ్రంగా నష్టపోతున్నారని విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. గ్రీన్‌కార్డులు, హెచ్1బీ వీసాల జారీలో మార్పులు అమెరికాలో స్థిరపడాలనుకునే భారతీయులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. భారత పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో జైశంకర్ ఆదివారం ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఇద్దరు మంత్రులు సంయుక్తంగా మీడియా సమావేశంలో మాట్లాడారు. అమెరికా తన వీసా విధానాన్ని పునఃపరిశీలించాలని కోరారు. అయితే, ఆ మార్పులు తమ వలస విధానంలో చేపట్టిన సంస్కరణల్లో భాగమని, ఏ ఒక్క దేశాన్ని ఉద్దేశించి చేసినవి కాదని రుబియో తెలిపారు. ఇంధనం, ద్వైపాక్షిక వాణిజ్యం పెంపు, వ్యూహాత్మక సాంకేతికతలు, అరుదైన ఖనిజాలు, రక్షణ, ప్రజా సంబంధాలు తదితర అంశాలపై తాము చర్చించినట్లు ఇద్దరు నేతలు వెల్లడించారు. అంతర్జాతీయ శాంతి సుస్థిరతలపై భారత్ అనుసరిస్తున్న ఐదు అంశాల సూత్రాన్ని జైశంకర్ వివరించారు. చర్చల ద్వారా వివాదాల పరిష్కారం, ఆంక్షలు లేని సముద్ర ఆధారిత వాణిజ్యం, అంతర్జాతీయ చట్టాలను గౌరవించటం, మార్కెట్లను, అరుదైన వనరులను ఆయుధంగా వాడటాన్ని నిరోధించటం, ప్రపంచ సప్లైచైన్‌కు నమ్మకమైన భాగస్వామ్యాలు అనేవిభారత విదేశాంగ విధాన మూల సూత్రమని తెలిపారు. కాగా, రుబియో భారత పర్యటన మోదీ ప్రభుత్వ దౌత్య విజయమని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు.

**త్వరలోనే ట్రేడ్ డీల్: రుబియో**

భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి తుది రూపు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియో తెలిపారు. ఇందులో భాగంగా త్వరలోనే తమ ప్రతినిధి బృందం చర్చల కోసం ఢిల్లీకి వస్తుందని చెప్పారు. భారత ప్రతినిధి బృందం ప్రస్తుతం అమెరికాలోనే ఉందని వెల్లడించారు. రెండుదేశాలకు ప్రయోజనకరమైన, సుస్థిరమైన వాణిజ్య ఒప్పందాన్ని త్వరలోనే ఖరారు చేసుకుంటామని ఆశాభావం వ్యక్తంచేశారు. తమ వాణిజ్య విధానాన్ని పూర్తిగా సంస్కరిస్తున్నామని.. అందులో భాగంగానే భారత వస్తువులపై అదనపు సుంకాలు విధించామే తప్ప.. కక్షపూరితంగా కాదని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భారత ప్రధాని స్వయంగా మాట్లాడకపోవటం వల్లనే వాణిజ్య ఒప్పందం ఆగిపోయిందన్న వాదనను ఆయన ఖండించారు. అమెరికాలో భారతీయులపై జాతి వివక్ష దాడులు పెరిగిపోవటంపై రుబియో స్పందించారు. ప్రతిదేశంలోనూ మూర్ఖులు ఉంటారని, అలాగే తమ దేశంలోనూ కొందరు మూర్ఖులు ఉన్నారని తెలిపారు. భారతీయులపై జాతివివక్ష చూపేవారిని కఠినంగా శిక్షిస్తున్నట్లు చెప్పారు.

**ఇండియా ఏం కోరినా ఇస్తాం: ట్రంప్**

తన చర్యలు, మాటలతో అందరినీ ఆశ్చర్యపరిచే అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఆదివారం కూడా అలాంట పనే చేశారు. ఢిల్లీలో మార్కో రుబియో నేతృత్వంలో అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించారు. రుబియోతోపాటు భారత్‌లో అమెరికా రాయబారి సెర్జియో గోర్ వేదికపై ఉండగా.. ఊహించిన విధంగా గోర్‌కు ట్రంప్ ఫోన్ చేశారు. ఆయన మాటలను లైవ్‌లో ప్రసారం చేశారు. 'ప్రధాని మోదీ అంటే నాకు ఎంతో ఇష్టం. ఆయన నా స్నేహితుడు. నాపైనా, మనదేశంపైనా భారత్ 100 శాతం నమ్మకం పెట్టుకోవచ్చు. వారికి ఏదైనా సహాయం కావాలంటే ఎవరికి ఫోన్ చేయాలో తెలుసు. వాళ్లు ఇక్కడికే (ట్రంప్‌కు) ఫోన్ చేస్తారు. మనం చాలాబాగా పనిచేస్తాం. రికార్డులు సృష్టిస్తాం. మనది రికార్డ్ ఎకానమీ. రికార్డ్ స్టాక్ మార్కెట్. భారత్‌కు ఏం కావాలన్నా.. (మననుంచి) వాళ్లు పొందలరు' అని ట్రంప్ పేర్కొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు మెడికల్ కళాశాలకు పెట్టాలి

**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకు పద్మశాలి సంఘం నేతల వినతి**



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే24 ( మీడియా టుడే ):** ఆసిఫాబాద్: నిజాం పాలన, రజాకారులకి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అధికారికంగా నామకరణం చేయాలని పద్మశాలి సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే మెడికల్ కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి అధికారిక ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. అలాగే ఆసిఫాబాద్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న పద్మశాలి సంఘ భవనం అసంపూర్తిగా ఉందని, భవనం నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి, సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన పేరును మెడికల్ కళాశాలకు పెట్టే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన అమలు జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పద్మశాలి సంఘ భవనం నిర్మాణానికి అవసరమైన సహకారం అందేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఇరుకుల ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల మంగ, ఆసిఫాబాద్ పట్టణ అధ్యక్షులు హనుమాన్ల శ్రీకాంత్, కార్యదర్శి శ్రీకాంత్, పలువురు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ కొత్తగా ఆసరా పెన్షన్లు ఇవ్వాలి

**రెండు లక్షల మందికే ఇస్తామని టార్గెట్ పెట్టుకోవడం సరికాదు.**

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**



**మీడియా టుడే గరిడేపల్లి మే 24:** అసెంబ్లీ ఎన్నికల ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విదంగా తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన అందరికీ ఆసరా పెన్షన్లు ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయి మూడో సంవత్సరం లోకి అడిగిడినా నేటికి తాను ఇచ్చిన హామీని అమలు చేయలేదని, కొత్తగా నేటికీ ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, ఇప్పుడు కొత్త పెన్షన్స్ ఇస్తామని హడావిడి చేస్తూ, అర్హులైన అందరికీ కాకుండా కొందరికే, రాష్ట్రం మొత్తం కొత్తగా రెండు లక్షల మందికే ఇస్తామనటం కరెక్ట్ కాదని, అర్హులైన అందరికి పెన్షన్లు ఇచ్చి ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ ని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు, ఇచ్చే పెన్షన్లు గతంలో ఇస్తున్న రెండు వేల రూపాయలు కాకుండా, 4000 రూపాయలు ఇస్తామని, వికలాంగులకు గతంలో ఇస్తున్న నాలుగు వేలకు బదులు 6000 రూపాయలు ఇస్తామని చెప్పి, అధికారం లోకి వచ్చి మూడో సంవత్సరం నడుస్తున్నా, నేటికీ అమలు చేయలేదని, మరియు ప్రభుత్వం అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వలేదని ఆయన అన్నారు., కొత్తగా పెన్షన్లు ఇవ్వకుండా, అలాగే పాత పెన్షన్ దారులకు పెంచి ఇస్తామన్న పైసలను ఇవ్వకుండా జాప్యం చేయటం ప్రభుత్వ పెద్దలకు తగదని ఆయన అన్నారు. ప్రజలను అయోమయానికి గురి చేయకుండా అర్హులందరికి పెన్షన్లు ఇస్తున్నామన్నట్టుగా ప్రకటించి, ప్రజలలో నెలకొన్న గందరగోళాన్ని నివారించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ది అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యత్వం



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే24( మీడియా టుడే )** ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్, కమిటీ సభ్యులుగా కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తుమోజు సురేష్ చారి, చిలుకూరి రాధాకృష్ణ, చారి శ్రీరామోజు భాస్కర్ చారి లను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమోజు సురేష్ చారి, చిలుకూరి రాధాకృష్ణ చారి, శ్రీరామోజు భాస్కర్ చారి ఎన్నో సంవత్సరాలుగా సంఘ సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ఆపదలో ఉన్న ఎంతోమందికి సహాయ సహకారాలు అందించి మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. వారు మరింతగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలని భావించి ఈ సముచితమైన బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. నూతనంగా ఎంపికైన వారికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశ్విని కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ సుభాష్ చంద్రబోస్, జాతీయ వ్యవహారాల అధ్యక్షులు బ్రహ్మశ్రీ రామ్ రాజ్, జాతీయ యువజన విభాగం అధ్యక్షులు బ్రహ్మశ్రీ దిలీప్ కుమార్ శర్మ, జాతీయ అడ్వైజరీ కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ చిన్మయ చారి తదితరులు అభినందనలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్వోసీ మంజూరు పత్రం అందజేత





**హైదరాబాద్ మే 24 (మీడియా టుడే):** రామాంతాపూర్ పరిధిలోని వెంకట సాయి నగర్ కాలనీకి చెందిన రామసాని భవాని అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా రూ. 1,50,000 వేల ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మేరకు ఎల్వోసీ పత్రాన్ని కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి గౌరవ సభ్యులు మరియు వారి టీమ్ సభ్యులు కలిసి బాధితురాలికి అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం ఎల్ఓసీ (రూజ) పొందడంతో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరయ్యిందని తెలిపారు. ఈ సందర్భంగా బాధితురాలికి నిమ్స్ ఆసుపత్రిలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు రమేష్ గౌడ్, రవికుమార్, సంజీవ, ఐలేష్ యాదవ్ , రమేష్ యాదవ్, శంకర్ ,రమేష్ శెట్టి, గోపాల్ , సర్వ సత్తయ్య యాదవ్, టీం సభ్యులు ఆర్. గోవింద్, జి. అశోక్, సి హెచ్ శ్రీనివాస్ గౌడ్, కొల్ల నవీన్ కుమార్, భూపతి నరసింహ, విద్యాసాగర్ , రామకృష్ణ, శివ, బాల కొమురయ్య, నరేష్, జగన్ , స్వామి, భూపతి రాము గౌడ్, శ్రీధర్ గౌడ్ ,చంద్రం చారి , గణేష్ , హుసేన్, సిరినగుల పరశురామ్, కృష్ణ , సునీల్, మొగులయ్య, సమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకి వినతి పత్రం అందజేసిన

# గజ్వేల్ డబుల్ బెడ్‌రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్

**లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని హరీష్ రావుకు వినతి**

**సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావు..**

**లబ్ధిదారుల సమస్యలను పరిష్కరిస్తా హరీష్ రావు..**



**ˇజ్వేల్ మే 24(మీడియా టు డే )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావుకు వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్‌రావు సహకారంతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్, కమిటీ సభ్యులు ఆదివారం హరీష్ రావును కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల సమస్యలపై సంబంధిత అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మారుతున్నా లబ్ధిదారుల సమస్యలు మాత్రం అక్కడే వేలాడుతున్నాయని, కనీసం తమ సమస్యలను అధికారులకు విన్నవించుకుందామని కార్యాలయాలకు వెళితే, అక్కడి సిబ్బంది లబ్ధిదారులను కనీసం మనుషుల లాగా కూడా చూడడం లేదని అధికారులపై మండిపడ్డారు. నివసించే ఇండ్ల మధ్యే స్మశాన వాటిక ఉండటం, చుట్టూ చెత్త చెదారం పేరుకుపోవడంతో లబ్ధిదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇంకా పూర్తిగా లబ్ధిదారులందరికీ అందజేయలేదు. అలాగే లబ్ధిదారులందరికీ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాల్సి ఉంది. నివాసాల మధ్య విద్యుత్ స్తంభాలు ఉన్నప్పటికీ వాటికి వీధిలైట్లు లేవు. రహదారి పొడవునా బట్టర్‌ఫ్లై లైట్లు అమర్చాల్సిన అవసరం ఉంది. ఈ రకమైన అనేక సమస్యలతో లబ్ధిదారులు నిత్యం సతమతమవుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావుకి వివరించారు. ప్రజాప్రతినిధిగా, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా హరీష్ రావు చొరవ తీసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరడం జరిగిందన్నారు. మాతోపాటు మాజీ మంత్రి హరీష్ రావు కి లబ్ధిదారుల సమస్యల గురించి విన్నవించిన సీనియర్ నాయకులు నర్సింగరావు కి కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కమిటి అధ్యక్షులు దయాకర్, కమిటి సభ్యులు బిక్షపతి, శివ, రాజు, తాళ్ల నాగరాజు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి బోనాలు



**రాయికల్-మీడియా టుడే-మే 24:** రాయికల్ పట్టణంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి బోనాల కార్యక్రమం నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం వండి దాయతివాళ్ళ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాలని నుండి మార్కెట్ మీదుగా పోచమ్మ ఆలయం వరకు డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన, కుల, డప్పుల సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో**

పట్టణంలోని కేశవ నగర్ విశ్వబ్రాహ్మణ మనుమయ భక్త బృందం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఇంటింటికి బోనంతో డప్పు చప్పుల్ల నడుమ భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ప్రథమ పోచమ్మ తల్లికి గత సంవత్సరం పునః విగ్రహ ప్రతిష్ట చేసిన సందర్భంగా 11నెలలలో మారుబోనం తీయడానికి విశ్వబ్రాహ్మణ కులస్తులందరూ బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి నరహరి, గట్టుపల్లి శ్రీనివాస్, గట్టుపల్లి నర్సయ్య, పెడివెల్లి నడిపి నర్సయ్య, ఇమ్మడి విజయ్ కుమార్, పెడివెల్లి అభినవ్, గట్టుపల్లి రవి కిరణ్, గట్టుపల్లి నవీన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కు అందజేత



**రాయికల్-మీడియా టుడే-మే 24:** రాయికల్ మండలం మూటపెల్లి గ్రామానికి చెందిన కంటె చిన్న నర్సయ్యకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 12,500 రుపాయల విలువ గల చెక్కును ఆదివారం నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంటె గంగారాం, మండ రమేశ్, బొందుగుల హరీశ్, మధు, సంజీవ్, వంశీ, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



**రాయికల్-మీడియా టుడే-మే 24:** రాయికల్ పట్టణంలో శ్రీ విఘ్నేశ్వర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఇందులో అధ్యక్షులుగా గుగ్గిల రాజు, ప్రధాన కార్యదర్శిగా కోరుకొండ శేఖర్, కోశాధికారిగా నాయిని శివకుమార్ లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు తాళ్ల సురేష్, ప్రధానకార్యదర్శి రాజు, కోశాధికారి రాజు, సభ్యులు సామల్ల మహేష్, ఎదురుగట్ల శ్రీకాంత్, సవనపెల్లి అరవింద్, ఆడెపు సురేష్, గొడ్డన్ల శ్రీను, బిక్కం మనోజ్, మండల ఫోటో వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాయికల్-మీడియా టుడే-మే 24:** రాయికల్ పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్స్ లో ఆదివారం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 2005-06 విద్యా సంవత్స రంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఇరవై సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులంతా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు అనంత గిరిధర్, గాజెంగి వెంకటయ్య, పొన్నం రమేష్, కామని లక్ష్మయ్య, చెరుకు మహేశ్వర శర్మ, కన్నవేని మల్లారెడ్డి, లక్కాడి రాజారెడ్డి రంగోజి శ్రీనివాస్, జగదీశ్వర్, ఉమారాణిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొల్లె రమేష్, అబ్దుల్ వాజిద్, అందె శంకర్, ఆకు రాజేందర్, వంగల ప్రవీణ్, బాపురావు, మ్యకల తిరుపతి, సాదిక్, కళ్యాణ్, రామెల్లి సురేష్, ముజ్జు, చెలిమెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంతాపం

**నడిగూడెం, మే 24(మీడియా టుడే):-**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సీనియర్ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ చల్లా విశ్వనాథం మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సంతాపం తెలియజేసింది. శనివారం సాయంత్రం కాగితా రామచంద్రపురం లో తన స్వగృహంలో స్వర్గస్తులైన కీ.శే. చల్లా విశ్వనాథం పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విశ్వనాథం మరణం విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు అలుగుబల్లి అప్పారెడ్డి, సీనియర్ సభ్యులు జి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నాయకులు మృతి

**నడిగూడెం ,మే 24.(మీడియా టుడే )-:**



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి విష్ణువర్ధన్ (72)ఖమ్మంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ సింగల్ చైర్మన్ పగడాల ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు పసుపులేటి వినయ్ వర్ధన్, వినయ్ వర్ధన్ రెడ్డి, పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి, మొలుగూరి గురవయ్య స్థానిక సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ వీర గోవిందు, బి ఆర్ ఎస్ నాయకులు పోలంపల్లి వీరబాబు, వెంకన్న, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రవి, గీత కార్మిక సంఘం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్ట్ ఏనుగుల వీరాంజనేయులు తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు.

# పంచాయతీ కార్మికులకు 15 లక్షల భీమా



**మంథని, మే 24 (మీడియా టుడే):**

మంథని మండలం గుంజపడగు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు మంథని మండల అభివృద్ధి అధికారి శ్రీజ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రూ:15 లక్షల భీమా చేయించినట్లు గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య బానేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య మాట్లాడుతూ గుంజపడుగు గ్రామపంచాయతీలో 8 మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరు చేస్తున్న సేవలు మర్చిపోలేనివని ఆమె కొనియాడారు. అలాగే గుంజపడుగు గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్న ఎంపీడీవో శ్రీజా రెడ్డి కి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రూ:15 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ పొందిన వారిలో అయిలి రవి, చెవుల శ్రీనివాస్, కంటే గణేష్, చింతం మొండయ్య, దహగం శ్రీనివాస్, ప్రకాష్,రాజేష్, మల్లేష్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా నిర్మించిన భవనం సీజ్

**అంబర్ పేట మే 24( మీడియా టుడే):**




ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడితే కూల్చివేయడం, సీజ్ చేయడం జరుగుతుందని జీహెచ్ఎంసీ అంబర్ పేట సర్కిల్ ఉప కమిషనర్ మారుతి దివాకర్ అన్నారు. కాచిగూడలో ఓ ఇంటి యజమాని గ్రౌండ్ ప్లస్ 2 అంతస్తులకు పర్మిషన్ తీసుకుని 3,4 అంతస్తులు అధనంగా భవన నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు శనివారం ఆ భనవాన్ని సీజ్ చేశారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టే బిల్డర్లు, ఇంటి యజమానులు నిబంధనలకనుగుణంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. అంబర్ పేట సర్కిల్లో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా అన్నారు.

# సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్‌కు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ బాబా కు సన్మానం చేసిన ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మంలోని ఎన్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన సుడా చైర్మన్ శ్రీ పువ్వాల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ బాబా కు అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామస హాయం రఘురామ్ రెడ్డి పాల్గొని పువ్వాల దుర్గాప్రసాద్‌ను ఖాదర్ బాబాను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు పట్టణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సుడా చైర్మన్‌గా పువ్వాల దుర్గాప్రసాద్, ఖాదర్ బాబా సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# అన్నం, బియ్యం మేపితే గొర్రెల ప్రాణాలకే ప్రమాదం

**- డా పి పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్**



**కోదాడ, మే 24 (మీడియా టుడే)–:**

అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు పెద్దలు,అదే అన్నం అరల పొట్ట గల జంతువులకు మాత్రం విషతుల్యం అన్నది గుర్తించాల్సిన సత్యం. ఈ విషయం తెలియక కొంత మంది గొర్రెల పెంపకం దారులు తమ జీవాలు త్వరగా ఎదగాలనే ఆశతో , అన్నం , బియ్యం, నూక, మొక్కలు ఇతరత్రా గింజలు తినిపించి వాటి చావులకు కారణం అవుతున్నారు . తాజాగా చిలుకూరు మండలం దుదియాతండ గ్రామానికి చెందిన ఒక రైతు రెండు గొర్రెపోతుల కొని వాటికి బియ్యం , అన్నం తినిపించడం తో వాటి పొట్ట ఉబ్బి ఆయాసంతో మేతమేయక ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడంతో వైద్యం కోసం కోదాడ ప్రాంతీయ పశువైద్య శాలకు తరలించారు. గొర్రె ను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అత్యవసర శస్త్ర చికిత్స నిర్వహించి పొట్టలో పేరుకుపోయిన ఆమ్ల ( ఆసిడ్) ద్రవాలు గ్యాస్ తొలగించి గొర్రె ప్రాణాలను కాపాడారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ సాధారణ పొట్ట కలిగిన మనుష్యులకు తేలికగా జీర్ణమయ్యే అన్నం నెమరు వేయు అరల పొట్ట గల జంతువులకు జీర్ణం కాకపోగా ఆమ్లాన్ని ఉత్పత్తి చేసి పొట్టను నిప్పుల కొలిమిలా మార్చి గ్యాస్ తో పొట్ట ఉబ్బి తదుపరి ఊపిరి ఆడక జీవాలు చనిపోతాయని అన్నారు. రైతులు ఈ విషయం గుర్తించి పశువులకు, గొర్రెలు మేకలకు అన్నం, బియ్యం లాంటివి మేతలో ఇవ్వకూడదని సూచించారు. చికిత్సా కార్యక్రమములో సిబ్బంది చంద్రకళ పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ అవగాహన సదస్సు

**-నాగరికిత వికాస కేంద్రం ఖమ్మ**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కానుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటును కాపాడుకోవాలని నాగరిక వికాస్ కేంద్ర రాష్ట్ర సమన్వయకర్త మహమ్మద్ జునేద్ పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక జమాతే ఇస్లామి కార్యాలయంలో నాగరికత వికాస్ కేంద్ర ఖమ్మం యూనిట్ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ అధ్యక్షతన జరిగిన ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సులు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్సై ఆర్ ప్రక్రియలో తమ ఏరియా బిఎల్ఓ తో సంప్రదించి చేసుకొని ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు. మరొక అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అబ్దుల్ ఖాలిక్ మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్టులో తమ పేరుని గుర్తించి ప్రస్తుత ఓటర్ ఐడి తో బిఎల్ఓ వద్ద ప్రీమ్యాపింగ్ చేసుకొని తమ కుటుంబ సభ్యుల ఓట్లను చేర్చుకోవాలని తెలియజేశారు. ఈ ప్రక్రియ సజావుగా కొనసాగడానికి విద్యా వేత్తలు మేధావులు తగిన శ్రద్ధ తీసుకొని ఏ ఒక్క ఓటు డిలీట్ కాకు ండా చూసుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం జమాతే ఇస్లామీ హింద్ బాధ్యులు మొహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ యూసఫ్ షరీఫ్, సమీ, ఇలియాజ్, అబ్దుల్ రజాక్ పట్టణంలోని యువకులు విద్యావంతులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**-జంబి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 24 :**

ఆర్మూర్ పట్టణంలో తెలంగాణల కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జంబి హనుమాన్ ఆలయం యందు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థొండి రమణ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోందని పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికీ తీసుకెళ్తూ, ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక అభినందనలు. ఆయన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని



ఆకాంక్షిద్దాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నూతల నారాయణ, జంగిడి భోజన్న, చిట్యాల నవీన్ డైరెక్టర్లు పాల్గొన్నార.

# ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**







**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే24( మీడియా టుడే ):**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశిత మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 8 వేల 575 శ్రీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల నగదు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. మసాంతం లోగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపులు వెంటనే చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్– గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించడం జరుగుతుందని, ప్రతిరోజు వరి ధాన్యం ప్రక్రియ పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు సీఎంఆర్ ప్రక్రియ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుడా, జిల్లా గ్రంథాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు - -కార్యకర్తల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదు.

-సంక్షేమ పథకాలను గ్రామ, గ్రామానికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు

-జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు - -మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం కొనసాగింపు

-ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-సుడా, జిల్లా గ్రంధాలయ చైర్మన్ లకు నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కష్టకాలంలో సైతం అండగా నిలిచిన కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబాలకు ఆదివారం నిర్వహించిన అభినందన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూనాయకులకు పదవులు వచ్చినప్పుడు కార్యకర్తలు చూపుతున్న ఆనందం పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సమరానికి ముందే గ్రంథాలయ ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, జనగాం ప్రాంతాలు ఆ ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజలపై అత్యంత ప్రభావం చూపే సంస్థ గ్రంథాలయమని, అలాంటి సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు.సుడా, జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేయాలని సూచించిన ఆయన, ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు తప్పనిసరిగా అందిస్తారని అన్నారు.2014 నుంచి 2023 వరకు రెండు పర్యాయాలు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభివృద్ధి కోసం సాధించుకున్నామని, గత పాలకులు ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్రాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాటం చేశారని, ఆ పోరాటం చేసిన ఒక్క కార్యకర్తను కూడా మర్చిపోమని అన్నారు. యువజన విభాగం, మహిళా కమిటీలు, మండల నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో 55 రూపాయలు ఉన్న సన్న బియ్యాన్ని కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు.మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడత ఇండ్ల మంజూరుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.53 లక్షల నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నా మని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం మహిళలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి 550 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని, పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నా మన్నారు.పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టబోతున్నా మని తెలిపారు.జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని, 5 లక్షల బీమా సహాయం రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు.గ్రామ గ్రామానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు అందిస్తామని, కార్యకర్తలు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూపార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులకు నేడు సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు రావడం సంతోషకరమని అన్నారు. నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తే రాష్ట్ర నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుందని చెప్పారు. పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు పదవి రావడం తనకు వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని, ఖమ్మం నగరంతో పాటు పరిసర మండలాల అభివృద్ధికి సుడా ద్వారా మరిన్ని నిధులు తీసుకురావాలని సూచించారు.ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.డిప్యూటీ సీఎం, మంత్రి, ఖమ్మం ఎంపీ, సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు మే 24(మీడియా టుడే)**
జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (మహిళా సంక్షేమ కార్యక్రమాలు) అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు.స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయనంతగా ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రంలోని రైతుల నుంచి కొనుగోలు చేయడమే కాక వారికి రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం కావడమే కాక నేల సారవంతత కోల్పోతుందని దీనిపై అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో కలిసి హాజరయ్యారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులు వేచి ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఎం సివిల్ సప్లయ్ కృష్ణవేణి, డి డబ్ల్యూ ఓ ప్రేమ లత, సి పి ఓ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు విజ్‌డమ్ విద్యార్థిని ఎంపిక



**వరంగల్ జిల్లా బ్యూరో మే 24,మీడియా టుడే.**
నర్సంపేట పట్టణంలోని కు చెందిన పదవ తరగతి విద్యార్థిని ఏ. చందన జాతీయ స్థాయి సబ్ జూనియర్ బేస్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమైంది. ఈ విషయాన్ని జిల్లా బేస్‌బాల్ కార్యదర్శి తెలిపారు.ఒడిశా రాష్ట్రంలోని లో ఈ నెల 24 నుండి 28వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో చందన తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. జిల్లా మరియు రాష్ట్ర స్థాయిల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన చందన జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషమన్నారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం విద్యాభ్యాసంలోనే కాకుండా క్రీడల్లో కూడా అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో జాతీయ స్థాయి కోచ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో కూడా ఈ పాఠశాల విద్యార్థులు పారా అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విషయాన్ని గుర్తుచేశారు.జాతీయ స్థాయిలో రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని, పోలీస్ అధికారిగా సేవలందించడం తన లక్ష్యమని విద్యార్థిని చందన పేర్కొంది.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని చందనతో పాటు శిక్షణ అందించిన కోచ్ ను పాఠశాల కరస్పాండెంట్ , వైస్ ప్రిన్సిపాల్ , అకాడమిక్ అడ్వైజర్ , ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ , ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, మధు, పృథ్వి తదితరులు అభినందించారు.

# హెచ్‌ఎంటి నగర్‌లో రూ.40 లక్షల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

ఇప్పటికే రూ.70 లక్షల పనులు పూర్తికి చేరువ

మిగిలిన రోడ్ల వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచన



**ఉప్పల్, మే 24 (మీడియా టుడే ప్రతినిధి):**
హెచ్‌ఎంటి నగర్‌లో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. కాలనీలో ఇప్పటికే రూ.70 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పనులు పూర్తిదశకు చేరుకున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా మరో విడత పనులను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.కాలనీలో ఇంకా వేయాల్సిన రోడ్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హెచ్‌ఎంటి నగర్ చెరువును ఖాళీ చేయించినందుకు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బుచ్చయ్య, కోటేశ్వరరావు, యాదగిరి రెడ్డి, నరసింహారెడ్డి, గోపాల్ రెడ్డి, వీరాంజనేయులు, వెంకయ్య, జగన్మోహన్ రెడ్డి, గంగారెడ్డి తదితరులతో పాటు బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, మేడల మల్లికార్జున్ గౌడ్, కట్ట బుచ్చన్న గౌడ్, వనం జయరాజ్, సుగుణాకర్ రావు, యాదయ్య పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన బాలే నర్సయ్య కుటుంబానికి 15,000 ఆర్థిక సాయం

### కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు జిల్లా (ఏటూరునాగారం)మే 24(మీడియా టుడే)**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించిన బాలే నర్సయ్య కుటుంబాన్ని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు ఆదివారం పరామర్శించారు. నర్సయ్య మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు గారు ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, తన వ్యక్తిగత సహాయంగా ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. నర్సయ్య కుమారుడు రాజేష్‌కు నగదు రూపంలో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు మాట్లాడుతూ: బాలే నర్సయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటు. ప్రమాదవశాత్తు ఒక కుటుంబ పెద్దను కోల్పోవడం అత్యంత బాధాకరం. ఆ కుటుంబం అధైర్యపడొద్దని, పార్టీ పరంగా, వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని తెలపడం జరిగిందిబిఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తాడూరి రఘు, తాటి కృష్ణయ్య, లాయర్ వినయ్ భాస్కర్ గారు, జంగాల పెల్లి సర్పంచ్ మర్తనపల్లి మోహన్, కుమ్మరి చంద్రబాబు, చిట్టి మల్ల సమ్మయ్య కొండాయి చిన్ని, యలవర్తి శ్రీనివాస్, శ్రీనివాస చారి, జాడి హరిబాబు, తాళ్ల పెల్లి వెంకట్ స్వామి ,తాళ్ల పెల్లి మోహన్, వెలకంటి శ్రీను, పాలకుర్తి విజయ్, కుమ్మరి నర్సయ్య, అల్వాల మణికంఠ, కార్యకర్తలు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో ఆధ్యాత్మిక సంస్కృతిక వైభవోపేతం

### తెలంగాణ సంస్కృతి సారథి కళాకారుల బృందం



**భూపాలపల్లి/కాళేశ్వరం మీడియా టుడే మే 24**
సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలో ఆధ్యాత్మిక ఉత్సాహం, సాంస్కృతిక వైభవం నిండుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.పుష్కర ఘాట్‌ల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలపై సాంస్కృతి సారథి కళాకారులు ఆలపించిన భక్తి గీతాలు, జానపద గీతాలు, ఆధ్యాత్మికానందాన్ని అందించాయి. ముఖ్యంగా సరస్వతి అమ్మవారి మహిమను, నదీ సంస్కృతిని ప్రతిబింబించే పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి.సరస్వతి పుష్కరాలు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే పవిత్ర పర్వదినాలు కాగా, ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు భక్తులకు చేరువ అవుతుండటంతో పాటు, రాష్ట్ర కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే వేదికగా మారుతున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను ఆస్వాదిస్తూ కళాకారులను అభినం దిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకుజిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు అధికారులు పుష్కరాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టగా, భక్తులకు ఆధ్యాత్మికంతో పాటు సాంస్కృతిక ఆనందాన్ని అందించేలా ఏర్పాట్లు చేశారు.

# కోటిలింగాల స్థాపన మహోత్సవానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మద్దతు

- ఆలయ పునర్నిర్మాణానికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని పిలుపు
- ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానన్న ఎమ్మెల్యే
- కోటిలింగాల స్థాపనలో భక్తులు భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ పిలుపు

**ఉప్పల్ మే 24(మీడియా టుడే ప్రతినిధి)**

హరిహర క్షేత్రం శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయం సన్నిధిలో జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో కోటిలింగాల స్థాపన కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం లింగాల బుక్కింగ్ మరియు కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన బండారి లక్ష్మారెడ్డి కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల నాయకులు ఆలయ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆలయ పునర్నిర్మాణంలో భక్తులు, ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ మాట్లాడుతూ అష్టోత్తర 108 లింగాలకు రూ.2,116/- మరియు సహస్ర 1008 లింగాలకు రూ.21,116/- చెల్లించి కోటిలింగాల స్థాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు. ఆలయ పునర్నిర్మాణం కోసం ప్రజలందరూ విరాళాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ వ్యవహరించారు.



కార్యక్రమంలో గ్రామ పెద్దలు బన్నాల ప్రవీణ్, ఆలయ మాజీ ప్రధాన కార్యదర్శి ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్, ఆలయ కమిటీ ప్రతినిధులు బూరుగల రమేష్ గౌడ్, జెల్లీ మోహన్, అమృత లావు, గోనె అంజయ్య, దేవసాని బాలచందర్, చాతరాసి సిధిరాజు, పాల్వంచ విఠల్, జయధీర్, కొంపల్లి రవీందర్, దేవుల పురుషోత్తం, ఆర్. బలరామ్, గూడ శ్రీశైలం, కావాలి నరసింహ, కొంగరి రామచంద్రర్, మాస శేఖర్, బోడ విద్యాసాగర్, శామీర్‌పేట చంద్రయ్య, గుర్రాల మల్లేష్, పల్లె నర్సంగ్‌రావు, ఈరేల్లీ రవీందర్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, ఓర్సు శేఖర్, సీకూరీ కృష్ణ, అకిటి బాల్‌రెడ్డి, అనసూయ రెడ్డి, వాసు, గజ్జల సత్యరాజ్, మడిపడేగ శ్రీనివాస్, రవీందర్ గౌడ్, జల్లీ ప్రశాంత్, శ్రీనివాస్, వంశీ, మార్వాడీ అసోసియేషన్ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గెజిట్‌లో మండలం... నేలపై శూన్యం: మల్లంపల్లిలో 'ఇన్‌చార్జ్' పాలనపై బీసీ జేఏసీ అగ్రహం

**అధికారులు ఉన్నారా? ఊడారా? చిన్న పనికైనా పొరుగు మండలాలకు పరుగులు పెట్టాలా**



**ములుగు జిల్లా (మల్లంపల్లి మండలం) మే24( మీడియా టుడే )**

ప్రభుత్వ రికార్డుల్లో, అధికారిక గెజిట్‌లో మల్లంపల్లిని 'మండలం' అని ప్రకటించి రెండేళ్లు దాటినా, క్షేత్రస్థాయిలో మాత్రం పాలన పడకేసింది. ఇన్‌చార్జ్ అధికారుల భరోసాతో సాగుతున్న ఇక్కడి అరకొర వ్యవస్థపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మల్లంపల్లిలో బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ అధికారుల ఉదాసీనతను, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రస్థాయిలో ఎండగట్టారు.తహసీల్దార్ లేరు.. ఎంపీడీవో లేరు.. ఇదెక్కడి మండలం?మల్లంపల్లి మండలంలో కంటితుడుపుగా ఇన్‌చార్జ్ అధికారులతో కాలక్షేపం చేస్తుండడం వల్ల ఇక్కడి పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని శ్రీకాంత్ గౌడ్ మండిపడ్డారు.కీలక శాఖలు ఖాళీ: తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ, విద్య, వైద్య శాఖల్లో పూర్తి స్థాయి శాశ్వత అధికారులు లేరు.ప్రజల అవస్థలు: చిన్న సర్టిఫికేట్ లేదా చిన్న సమస్య వచ్చినా ప్రజలు మైళ్ల దూరం ప్రయాణించి పొరుగు మండలాలకు వెళ్లాల్సి వస్తోంది.కార్యాలయాల కొరత: మండలం అని బోర్డులు పెట్టారు తప్ప, పూర్తి స్థాయి కార్యాలయాలు, సిబ్బందిని ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.

"కేవలం కాగితాలకే పరిమితం చేయడానికి మల్లంపల్లిని మండలం చేశారా? 'మండలం ఇచ్చాం' అని గొప్పలు చెప్పుకునే పాలకులు, ప్రజలకు సేవలు అందించడంలో ఎందుకు ఘోరంగా విఫలమయ్యారు?" అని శ్రీకాంత్ గౌడ్ నిలదీశారు.

**నత్తనడకన అభివృద్ధి.. ఇకనైనా నిద్ర లేవండి!**

శాశ్వత అధికారులు లేకపోవడం వల్ల మండల పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని బీసీ జేఏసీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇన్‌చార్జ్ అధికారులు వారానికి ఒకరోజు వచ్చి వెళ్తుండడంతో ఫైళ్లు ఎక్కడికక్కడే మూలనపడుతున్నాయని, స్థానిక సమస్యలు అపరిష్కృతంగా మారుతున్నాయని విమర్శించారు. మల్లంపల్లి ప్రజలు అడుగుతోంది అదనపు హక్కులు కాదు, ప్రభుత్వం ప్రకటించిన మండల హక్కులనే అని స్పష్టం చేశారు.

**బీసీ జేఏసీ హెచ్చరిక**

ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. వెంటనే మల్లంపల్లి మండలానికి:శాశ్వత అధికారులను (తహసీల్దార్, ఎంపీడీవో మొదలైన వారు) నియమించాలి.అన్ని శాఖల పరిపాలనను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలి.ప్రజాసమస్యలు తక్షణమే పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలి.నిర్లక్ష్యం వీడకపోతే మండల ప్రజలను, ప్రజాసంఘాలను ఏకం చేసి కలెక్టరేట్ ముట్టడికి సైతం వెనకాడబోమని ఆయన హెచ్చరించారు

# చెన్న విజయ్ కుమార్ పితృవియోగం అత్యంత బాధాకరం

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**విజయ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి, శ్రద్ధాంజలి ఘటించిన లక్ష్మణ్ బాబు..**

**మేమున్నామంటూ కొండంత అండ**

**ములుగు మే24( మీడియా టుడే )**

ములుగు పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మన ఆత్మీయులు చెన్న విజయ్ కుమార్ గారి తండ్రిగారు చిన్న సమ్మయ్య గారు హఠాన్మరణం చెందడం పట్ల ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను వ్యక్తం చేశారు.ఆదివారం నాడు లక్ష్మణ్ బాబు గారు స్వయంగా చెన్న విజయ్ కుమార్ గారి నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడ దివంగత చిన్న సమ్మయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, చేతులు జోడించి భావోద్వేగంతో శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం పుత్రశోకంతో, పితృవియోగంతో తీవ్ర దుఃఖంలో ఉన్న చెన్న విజయ్ కుమార్ గారిని, వారి కుటుంబ సభ్యులను లక్ష్మణ్ బాబు గారు ఎంతో ఆప్యాయంగా ఓదార్చారు. వారికి కొండంత మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కష్ట సమయంలో పార్టీ పరంగా, వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటామని, ఏ అవసరమొచ్చినా వెన్నంటి ఉంటామని భరోసా ఇస్తూ తన సానుభూతిని, మానవత్వాన్ని చాటుకున్నారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**



ఈ పరామర్శ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ, భూక్య జంపన్న, బైకాని ఓదేలు, జంగాలపల్లి సర్పంచ్ ముడతనపల్లి మోహన్, కోళ్ల వెంకన్న, బరిగీనోల పల్లి సర్పంచ్ వీరగోని రాజేందర్, కాసిందేవ్ పెట్ సర్పంచ్ అమర్ సింగ్, దుర్గం రమణయ్య, కోకిల మహేష్, పాలెపు శ్రీనివాస్, ముంజల బిక్షపతి, కిషోర్, రాజకుమార్, రవిరామన్, సంతోష్, అఖిల్, రాజా, హుస్సేన్, నామాపూర్ణ చందర్, అక్రమ్, అజార్ కుమార్, పాండ్యా గున్ను ప్రవళిక, యలవర్తి శ్రీనివాసరావు, శ్రీనివాసచారి, చిట్టి మల్ల సమ్మయ్య, మోహన్ రాథోడ్, శ్రీనివాస్ ఆచారి, లియాకత్ అలీ, వెంకన్న తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ములుగు కాంగ్రెస్‌లో తీవ్ర విషాదం

**మాజీ సర్పంచ్ జింజిరాల దేవయ్య కన్నుమూత- మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి**

**పార్టీకి తీరని లోటన్న ములుగు జిల్లా నేతలు- దేవయ్య - పార్థివదేహానికి ఘన నివాళులు**



**ములుగు మున్సిపాలిటీ ( బండారుపల్లి) మే24( మీడియా టుడే)**

ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ శ్రీ జింజిరాల దేవయ్య (గారు) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు (ఆదివారం) తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త వినగానే బండారుపల్లి గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది.మంత్రి సీతక్క దిగ్భ్రాంతి - పార్టీ అండగా ఉంటుందని భరోసాజింజిరాల దేవయ్య మరణవార్తపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేవయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా బండారుపల్లి గ్రామానికి తీరని లోటని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచనలతో ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు తక్షణమే దేవయ్య నివాసానికి చేరుకున్నారు. దేవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టసమయంలో మంత్రి సీతక్క గారు మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటారని ధైర్యం చెప్పారు.

**పూలమాలలు వేసి అశ్రునయనాల మధ్య నివాళులు**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దేవయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి, చేతులు జోడించి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజల కోసం, పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు.నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతిములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషాఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు బండారుపల్లి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవయ్యకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ పెద్ద విపత్తును తట్టుకునే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ములుగు జిల్లా చల్వాయిలో విషాదం

## తీవ్ర వడదెబ్బకు వృద్ధురాలు బలి



**ములుగు జిల్లా (గోవిందరావుపేట)మే24(మీడియా టుడే)**

తెలంగాణ వ్యాప్తంగా భానుడి భగభగలకు జనం అల్లాడిపోతున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, 50 డిగ్రీలకు పైగా వీస్తున్న తీవ్రమైన వేడి గాలుల (వడగాలుల) ధాటికి సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు ప్రాణాలు విడుస్తున్నారు. తాజాగా ములుగు జిల్లాలో వడదెబ్బ కారణంగా ఒక వృద్ధురాలు మృత్యువాత పడ్డారు.

**వడగాలుల తీవ్రతకు ప్రాణాలు విడిచిన లక్ష్మి:**

గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన బండారి లక్ష్మి (90 ఏళ్లకు పైగా) శుక్రవారం మధ్యాహ్నం వీచిన తీవ్రమైన వడగాలుల తాకిడికి గురయ్యారు. వయసు పైబడటంతో ఆ వేడిమిని తట్టుకోలేక ఆమె విలవిలలాడుతూ అక్కడికక్కడే కన్నుమూశారు. ఒకేసారి వాతావరణంలో వచ్చిన మార్పులు, ఊపిరాడనివ్వని ఉక్కపోతతో లక్ష్మి ప్రాణాలు కోల్పోవడంతో చల్వాయి గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. వరుస మరణాలు సంభవిస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**అధికారుల అత్యవసర హెచ్చరికలు:**

ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరుతుండటంతో అటు ప్రజలు, ఇటు ప్రభుత్వ అధికారులు అప్రమత్తమవ్వాల్సిన అవసరం ఏర్పడింది. మధ్యాహ్నం పూట అత్యవసర పనులు ఉంటే తప్ప వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రయాణాలు చేసే వారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ (ఒ=ఒ) ద్రావణం, మజ్జిగ, కొబ్బరిబొండాల వంటి పానీయాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# అంకాపూర్ శివారులో కారును ఢీ కొట్టిన లారీ

**మీడియా టుడే ప్రతినిధి**



**నిజామాబాద్ జిల్లా మే 24 :** అంకాపూర్ శివారులో అతివేగంగా వచ్చిన లారీ 12: 48 ని పట్టణంలో లారీ అతీవేగంలో వచ్చి కారును ఢీకొట్టగా ముగ్గురికి గాయాలయ్యాయి ఈ ఘటన అంకాపూర్ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. కారును ఢీ కొట్టిన లారీ ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, కథనం ప్రకారం ఆర్మూర్ నుండి నిజామాబాద్ వెళు_న్న కారును నిజామాబాద్ నుండి ఆర్మూర్ వస్తున్న లారీ అతివేగంగా ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ జిల్లా బ్యూరో మే 24, మీడియా టుడే.**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలను వరంగల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ కేక్ కట్ చేసి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడంతో పాటు భోజన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్న మహేష్ కుమార్ గౌడ్ ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, ఆనందంతో, మరింత ప్రజాదరణతో ఆయన రాజకీయ ప్రయాణం కొనసాగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.మహేష్ కుమార్ గౌడ్ జీవితం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఆదర్శప్రాయమని పేర్కొన్న మంత్రి, క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కృషి ఎంతో విశిష్టమని కొనియాడారు. ఒక బీసీ బిడ్డగా పీసీసీ అధ్యక్ష పదవిని చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, అందరికీ సమాన న్యాయం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న నాయకుడు మహేష్ కుమార్ గౌడ్ అని ఆమె పేర్కొన్నారు.ముఖ్యమంత్రి మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి కొండా సురేఖ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.



## ఉప్పల్‌లో ఎస్ఐఆర్‌పై బీజేపీ అవగాహన సదస్సు

**రాష్ట్ర, జిల్లా పార్టీ సూచనల మేరకు కార్యకర్తలకు దిశానిర్దేశం**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, జిల్లా కమిటీ సూచనల ప్రకారం సెన్సిటివ్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై అవగాహన సదస్సు ఉప్పల్ డివిజన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణింద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొర్రె కృష్ణ, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి ముఖ్య వక్తలుగా పాల్గొని ఎస్ఐఆర్ విధానం, బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్‌ఏ-2) బాధ్యతలపై అవగాహన కల్పించారు. వారు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు కట్టుబడి పనిచేయాలని, బూత్ స్థాయి కార్యకర్తలు మరింత సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సదస్సులో డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మోర్చా అధ్యక్షులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాల్లో విశేష పూజలు నిర్వహించిన అద్వైతానంద భారతి స్వామీజీలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరం మీడియా టుడే మే 24:**



జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అద్వైతానంద భారతి, శ్రీ శ్రీ అవని శృంగేరి జగద్గురువులు, శంకరాచార్య మహాసంస్థానం స్వామీజీలు శనివారం కాళేశ్వరం చేరుకుని సరస్వతి నదిలో పవిత్ర పుష్కర స్నానాలు ఆచరించారు. వేద మంత్రోచ్చారణల మధ్య నదీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి దేశ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థనలు చేశారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంకు చేరుకోగా ఆలయ అధికారులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో కాళేశ్వర, ముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలునిర్వహించగా పార్వతి అమ్మవారికి, మహా సరస్వతి అమ్మవారికి విశేష హారతులు సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తుల శివ నామస్మరణలతోమారుమోగింది. తదనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ తరపున స్వామీజీ కి పండ్లు, శేష వస్త్రాలు సమర్పించి సన్మానించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించిన స్వామీజీకి సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనిపేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఎం కృష్ణవేణి, ఆర్జేసీ రామకృష్ణారావు దేవదాయ శాఖ సలహాదారు గోవింద హరి, ఈఓ మహేష్, చైర్మన్ మోహన్ శర్మ, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పడకంటి మొటాటి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ పండుగ

**-సంఘం అధ్యక్షులు పెద్దోల్ల బాపురెడ్డి**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 24 :**



వేల్పూర్ మండలంలోని రామన్నపేట పడకంటి మొటాటి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ పండుగను సంఘం అధ్యక్షులు పెద్దోల్ల బాపురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుల్లతో సంఘ భవనం నుండి సంఘ సభ్యులు, మహిళలు సామూహికంగా బోనాల్ని శిరస్సున పెట్టుకొని బయలుదేరి బస్టాండ్ వద్ద గల గ్రామదేవత పోచమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం, బోనాల్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పెద్దోల్ల బాపురెడ్డి మాట్లాడుతూ అనాది నుండి మా పూర్వీకుల బాటలో నడుస్తూ ఈ ఆచారాన్ని ఆధునిక కాలంలో ఏ లోటు లేకుండా గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అన్నారు. ఈ పండుగలో పూర్వ అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్, కోళ్లకాడు కంకణాల రవి, పడకంటి బాపురెడ్డి, పంచాక్షర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పెద్దోల్ల సాయరెడ్డి, మధురెడ్డి, సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## అమీన్ పూర్ , బీరంగూడ డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలలో రూ.3.66 కోట్లతో అభివృద్ధి పనులు

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 24**



అమీన్ పూర్, బీరంగూడ డివిజన్ ల పరిధిలో రూ 3.66 కోట్లతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నర్సింహా గౌడ్ లు ప్రారంభించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నాయకత్వంలో అమీన్ పూర్ బీరంగూడ డివిజన్లను ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని ఆయన తెలిపారు. హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అటు వైద్యం ఇటు రాజకీయం

**ఎటు చూసినా ప్రజాసేవే.. తన ధ్యేయం - ఎమ్మెల్యే పదవి ఒక బాధ్యత**

**వైద్యం ఆయన శ్వాస - పేదల పక్షాన అసెంబ్లీలో గొంతితుత్తాడు**

**పేదల కన్నులకు మార్గదర్శకుడు - జనమే తన బలం - జనం కోసమే తన జీవనం**

**వైద్యు నారాయణో హరి - సేవే తన పరమావధి**

**జగిత్యాల మీడియా టుడే– మే 24**
భూమి మీద మనిషి జన్మించిన తర్వాత అంతో ఇంతో తను జన్మించిన నేలకు మరియు తన అనుకున్న వాళ్లకు సేవ చేయాలని అప్పుడే నీ జన్మకు సార్థకత అని పెద్దలు చెప్తుంటారు.. ఈ మాట జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి బాల్యం నుండే నేర్పించినట్టున్నారు.. ఆయన నిరంతరం ప్రజాసేవలో పరీ తప్పిస్తున్నారు.. రాజకీయాల్లోకి రాకముందు ఎంతోమంది పేదలకు తన వైద్యం ద్వారా కంటి చూపు నుఅందించిన మహానీయుడు.. ఎంతోమంది వృద్ధులు నేత్రవైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత సరిపోక ఇక జీవితాంతం ఈ కారు చీకట్లో జీవించాలి.. మా కంటి చూపు రాను రాను మందగించి ఇప్పుడు పూర్తిగా కోల్పోయాం అని బాధపడుతున్న తరుణంలో గత 30 సంవత్సరాల క్రితం పేద ప్రజలకు కంటి దీపమై నేనున్నానంటూ నేత్ర వైద్య వృత్తిని స్వీకరించి అలుపెరగకుండా ఎందరో అభాగ్యులకు నేత్రదానాన్ని చేసిన గొప్ప నేత్ర వైద్యుడు మాకు నూరి సంజయ్ కుమార్... మూడు దశాబ్దాల క్రితం ఆ వృద్ధులకు కంటిచూపు వస్తే చాలు అని భావించి ఆయన ప్రారంభించిన ఉచిత నేత్ర వైద్య మహాయజ్ఞం ఈరోజు వటుడింతై అన్నట్టుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది... అందుకే 2014 సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయనకు ప్రజలలో ఉన్న ఆదరణ, మంచి పేరు ,సేవలను టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు అయిన కవిత రాజకీయాలలోకి రావాలని ప్రోత్సహించింది..వైద్యరంగంలో ఆయన అందించిన సేవలకు గాను జి– తెలుగు న్యూస్ హెల్త్ కేర్ ఎక్స్లెన్స్ అవార్డు 2026 వేడుకలలో స్పెషల్ జ్యూరీ అవార్డు లభించింది..

**ముఖ్యఅతిథిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల..**
ఈ అవార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల హాజరై ప్రారంభించారు..ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు స్పెషల్ జ్యూరీ అవార్డు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మరియు సంజయ్ కుమార్ కు అత్యంత ఆప్తుడైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా లభించింది..ఇప్పటికి లక్ష మందికి పైగా కంటి చూపు అందించిన విషయాన్ని తెలుసుకొని వేదిక పైన ఉన్న వారంతా ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు...నిరంతరం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో మమేకమై ఉంటూ కూడా ఇలా ఇప్పటికీ పేదలకు కంటి వైద్యం అందించడం ఎలా సాధ్యం అనే మీమాంస వారి మదిలో మెదిలినట్టు వారి హవా భావాలను చూస్తే అవగాహతమవుతుంది..



**పేదల కంటి దీపం...**
ఆయన ఆసుపత్రిలో కంటి వైద్యం చేయించుకున్న ఎంతోమంది పేద వృద్ధులు వారి కంటి కుట్లు ఇప్పగానే డాక్టర్ (ఎమ్మెల్యే) సంజయ్ కుమార్ ను పట్టుకొని నువ్వు చల్లగా ఉండాలయ్య అని ఆనందభాష్పాలతో దీవించడం ముందు ఇలాంటి ఎన్ని అవార్డులు వచ్చినా దిగదుడుపే.. అనిపిస్తుంది ఇప్పటికీ ఇలాంటి ఆశీర్వాదాలు లక్షలలో వచ్చి ఉంటాయి..ఎమ్మెల్యే అయినా.. డాక్టర్ గా ఉండటమే..ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గత 12 సంవత్సరాలుగా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు అలుపు సొలుపు లేకుండా శ్రమిస్తు నియోజకవర్గాన్ని అభివృద్ధి పతన పయనింపజేస్తున్నాడు..ఎమ్మెల్యేగా ఎన్నో సాధకబాదలు..ప్రతిపక్షాల విమర్శలు.. సొంత పార్టీ నుండి అడ్డు పుల్లలు అప్పుడు. ఇప్పుడు. అయినా కానీ ఆయన తన వైద్యాన్ని ఏనాడు విడవలేదు.. ఖద్దరు చొక్క తొడిగిన, వైద్యం కోసం చేతికి గ్లౌస్ కట్టిన పేదల కోసమే...పేద ప్రజల కోసం ఎమ్మెల్యేగా ఎన్నో సంక్షేమ పథకాలు.. అదేపేద ప్రజల కంటి నాడి పట్టుకొని వారికి వైద్యం చేస్తూ వారి దీవెనలే ప్రతిపక్షాల విమర్శలకు సరైన ఆయుధంగా భావించుకుంటూ ముందుకు సాగుతున్నారు..జగిత్యాలలో పండుగ వాతావరణం..ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు జీ తెలుగు న్యూస్ హెల్త్ కేర్ ఎక్స్లెన్స్ అవార్డు 2026 కు గాను స్పెషల్ జ్యూరీ అవార్డు కు ఎంపికయ్యాడని తెలియగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన అభిమానులు మరియు ప్రజలు సంబరాలు చేసుకుంటూ ఒక్కసారిగా పండగ వాతావరణంలోకి వెళ్లారు..ఇంకా ఆ భగవంతుడు మా ఎమ్మెల్యే డాక్టర్ కు ప్రజలకు ఇటు వైద్యునిగా, అటు ప్రజాప్రతినిధిగా సేవ చేసే బలాన్ని మరియు దీవెనలను ఇవ్వాలని కోరుతున్నారు

## కబీర్ కోహినూర్ సమ్మాన్‌కు విద్యాసాగర్న్ జామి ప్రసాదరావు ఎంపిక

**మందమర్రి / మీడియా టుడే,మే 24 2026:**
మంచిర్యాల జిల్లా సింగరేణి కాలరీస్ పాఠశాల, కళ్యాణిఖనిలో సీనియర్ హిందీ పండితులుగా పనిచేస్తున్న విద్యాసాగర్న్ జామి ప్రసాదరావుకు జాతీయ ప్రతిష్టాత్మక "కబీర్ కోహినూర్ సమ్మాన్" అవార్డు ఎంపికైనారు. రాజస్థాన్‌కు చెందిన అఖిల్ భారతీయ కబీర్ మఠం సద్గురు కబీర్ ఆశ్రమ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 629వ కబీర్ జయంతి మహోత్సవంలో భాగంగా ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం జూన్28,




29, 2026న జరగనుండగా, హిందీ సాహిత్యానికి విశేష సేవలు అందించినందుకు గాను ఆయనను 5వ జాతీయ పురస్కారం "కబీర్ కోహినూర్" సమ్మాన్‌కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య, సామాజిక అభివృద్ధికి తోడ్పడేలా విద్యాసాగర్న్ జామి ప్రసాదరావు సంపాదకత్వంలో వెలువడిన అనేక పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, సాహితీ ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## రాబోయే ఎన్నికలు బి జె పి పార్టీ కి భారీ మెజార్టీ లక్ష్యం

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 24 :**
పటాన్ చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీఎల్‌ఏ-2లతో కీలక సమావేశం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పటేల్‌గూడాలో జరిగిన ఈ సమావేశానికి సంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కొల్కూరి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీఎల్‌ఏ-2లు పార్టీకి అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఓటు సరైన వ్యక్తికి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డబుల్ ఓట్లు, చనిపోయిన వారి పేర్లను గుర్తించి తొలగించే ప్రక్రియలో బీఎల్‌ఏలు చురుకుగా పని చేయాలని పిలుపునిచ్చారు.
రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయానికి బీఎల్‌ఏ-2ల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ సహా ఇతర రాష్ట్రాల్లో పార్టీ భారీ విజయాలకు ఇలాంటి క్షేత్రస్థాయి వ్యవస్థలే కారణమయ్యాయని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ గత పార్లమెంట్ మరియు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ ప్రాంతంలో బీజేపీకి భారీ మెజార్టీ రావడంలో కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావాలని బీఎల్‌ఏ-2లకు సూచించారు. బీఎల్‌ఏ-2 సభ్యులకు పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.
సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు అంజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, మండల్ కన్వీనర్లు రాకేష్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు జయ బాలరాజ్, రమేష్, కుమార్, కట్ట గణేష్, సాయి కుమార్ యాదవ్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో నైపుణ్యత పెంపొందించుకోవాలి :సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం,మే 24(మీడియా టుడే)–:**



వేసవి శిక్షణను క్రీడాకారులు ఉపయోగించుకొని క్రీడల్లో నైపుణ్యతను పెంపొందించుకోవాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 42 రోజులపాటు వేసవి క్రీడా శిక్షణలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు నడిగూడెం గ్రామానికి చెందిన ఒకటో వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్ తన తండ్రి కీర్తిశేషులు దున్నా లింగయ్య జ్ఞాపకార్థం 50 మంది క్రీడాకారులకు క్రీడలకు చెందిన టీ షర్టులను సర్పంచ్ దున్నా శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి కాలంలో సమయాన్ని వృధా చేయకుండా క్రీడల్లో శిక్షణ పొందటం చాలా సంతోషకరమని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయని దీంతోపాటు గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా శిక్షణ ఇస్తున్న పిడి నాగేశ్వరరావును,క్రీడా దుస్తుల దాత దున్నా శ్రీకాంత్ ను శాలువాలతో క్రీడాకారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ కరుణాకర్ ,ఉపాధ్యాయులు మేరాజుద్దీన్,ఇంతియాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు చింతల రమేష్,క్రీడాకారులు మల్లీ, సమద్,అజయ్ ఆకాష్ షకీల్,దున్నా సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 24, 2026 :** రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్– గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో ప్రతిరోజు వరి ధాన్యం ప్రక్రియ పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని, వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు సీఎంఆర్ ప్రక్రియ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై చీత ఫోర్స్ మెరుపు దాడి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 24 :** నిజామాబాద్ పట్టణంలోని నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార గృహంపై చీత ఫోర్స్ మెరుపు దాడి నిర్వహించారు. ఆదివారం పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు నిర్వహించిన మెరుపు దాడిలో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఏడు మంది ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అందులో ముగ్గురు విటులు, నలుగురు మహిళలు ఉన్నారు. వారి నుండి ఏడు మొబైల్ ఫోన్లు రూపాయలు 4,870 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఏడుగురిని నాలుగవ టౌన్ పోలీసులకు అప్పగించారు. అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాల, అక్రమ రవాణా, జూదం వంటి చట్టవిరుద్ధ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనుమానాస్పద కార్యక్రమాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ తెలిపారు

## భక్తులకువేడినుండి ఉపశమనం కల్పించేందుకు ప్రధాన రహదారులపై నిరంతరం నీటిని చల్లే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు..



**భూపాలపల్లి/కాళేశ్వరం మీడియా టుడే మే 24:** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పుష్కర స్నానాలు చేసేందుకు కాళేశ్వరానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు.భక్తులకు వేడి నుండి ఉపశమనం కల్పించేందుకు గ్రామంలోని ప్రధాన రహదారులపై నిరంతరం నీటిని చల్లే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ చర్య వల్ల రహదారులపై ఉష్ణోగ్రత తగ్గడంతో పాటు, ధూళి తగ్గి భక్తులకు మంచి వాతావరణం కలుగుతోంది.ప్రత్యేకంగా పుష్కర ఘాట్లకు వెళ్లే మార్గాల్లో నీటి చల్లింపు కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## భానుడు దాటికి నిర్మానుష్యంగ ఉన్న రహదారి



**నడిగూడెం, మే 24(మీడియా టుడే)–:** నడిగూడెం మండల పరిధిలోని వేసవి ఉష్ణో గ్రతలు తీవ్రంగా ఉన్నాయి 42 ఁనుండి 45ఁ డిగ్రీల ఎండ తీవ్రత ఉన్నది. దీనితో ద్విచక్ర వాహనదారులు బయటకి వెళ్లాలంటే భయపడుతూ న్నారు. నిప్పుల కొలిమిలా ఉన్న ఎండ ను చూసి అత్యవసర పని ఉన్న బయటకు వెళ్లలేని పరిస్థితి గత్యంతరం లేక ఉష్ణోగ్రత తగ్గి ఎండ తీవ్రత తగ్గిన తర్వాత వాహనం దారులు పాదాచారులు బయటికి రావాల్సిన పరిస్థితిఏర్పడినది. చిరు వ్యాపారులు, తోపుడుబండ్ల వారు మధ్యాహ్నం షాపులు బందు పెట్టవలసిన పరిస్థిఏర్పడింది

## వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో స్వచ్ఛ భారత్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 24 :** ఆర్మూర్ పట్టణంలోని శాస్త్రి నగర్ కాలనిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయం ఆవరణలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆఫీస్ ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని 55 వారాలుగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ కార్యాలయంలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించామన్నారు. రైతన్నకు అండగా నిలిచే ఈ కార్యలయంలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ స్వచ్ఛ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడమే మా ముఖ్య ఉద్దేశమన్నారు. ఇందుకోసం ప్రతి ఆదివారం ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓడీఏ విజయలక్ష్మి, ఆఫీస్ అటెండర్ సాయిలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, కృషివర్ధన్, జహీర్, గణేష్, రాజన్న, శ్యాంసుదర్, రాహుల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గడ్డం శ్రీనివాస్‌కు ఘన సన్మానం

## -రాష్ట్ర స్థాయి పదవితో పెద్దమారూర్‌కు గుర్తింపు

**మీడియా టుడే చిన్నంబావి, మే 24:** తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్‌గా నియమితులైన పెద్దమారూర్ గ్రామానికి చెందిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్‌కు స్వగ్రామంలో ఘన సన్మానం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామ ప్రజలు, అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు.మాస్ మీడియా ఆఫీసర్ డాక్టర్ గడ్డం తిరుపతిరావు, గ్రామ సర్పంచ్ భర్త కేతపాగ లక్ష్మయ్య, మూలే రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా డాక్టర్ గడ్డం శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పెద్దలు, నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ గడ్డం తిరుపతిరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి ప్రజా సమస్యల పరిష్కారం వరకు డాక్టర్ గడ్డం శ్రీనివాస్ చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం గ్రామానికే గర్వకారణమని పేర్కొన్నారు.కేతపాగ లక్ష్మయ్య మాట్లాడుతూ యువతకు డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ఆదర్శమని, ఉద్యమాల ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించి ఈ స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు.డాక్టర్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం చివరి వరకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానన్నారు. స్వగ్రామ ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలు జీవితాంతం మరువలేనివని భావోద్వేగంగా పేర్కొన్నార ు.తెలంగాణ ఉద్యమ విద్యార్థి జేఏసీ చైర్మన్‌గా, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడిగా పనిచేసిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ప్రస్తుతం టీపీసీసీ ఎస్సీ విభాగం కన్వీనర్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జాతీయ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్రపాల్ గౌతమ్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో ఈ నియామకాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కండక్టర్ శ్రీహరి, బిజ్జ చంద్రశేఖర్, గడ్డం గణేష్, గడ్డం కృష్ణయ్య, గడ్డం గంగరాజు, గడ్డం నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి అంత్య పుష్కరాలు కాళేశ్వరం 2026-108 అత్యవసర సేవలు

## ప్రోగ్రాం మేనేజర్ పీఎం శివకుమార్ జిల్లా మేనేజర్ రాజు నాయక్



**భూపాలపల్లి/కాళేశ్వరం మీడియా టుడే మే 24** ఈ నెల 21వ తేదీ నుండి నేటి వరకు కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మొత్తం 326 కేసులను 108 అంబులెన్స్ సేవల ద్వారా తరలించడం జరిగింది. రోగులకు అంబులెన్స్‌లోనే ప్రీ-హాస్పిటల్ ట్రీట్మెంట్ అందిస్తూ, సమీప ఆసుపత్రులకు సురక్షితంగా తరలిస్తున్నారు.పుష్కరాలకు వచ్చే భక్తులతో పాటు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వడదెబ్బకు గురవుతున్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో 108 సిబ్బంది సమర్థవంతంగా సేవలు అందిస్తున్నారు.ప్రోగ్రామ్ మేనేజర్ పీఎం శివకుమార్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.జిల్లా మేనేజర్ రాజు నాయక్ పుష్కరాలకు మరియు ఆలయ దర్శనానికి వచ్చే భక్తులు తీవ్రమైన ఎండల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకు సేవలు అందిస్తున్న 108 సిబ్బంది కూడా ఇతరులను చూసుకుంటూనే తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వైద్య సేవలు అందించాలి...!

**భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా" మధుసూదన్**

**ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా" గోపాల్**



**భూపాలపల్లి/కాళేశ్వరం మీడియా టుడే మే24** భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మధుసూదన్, ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గోపాల్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారులు సందర్శించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్యాంపులో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, చికిత్స పొందుతున్న ఇన్‌పేషెంట్ల ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలుఅడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న చికిత్స, ఔషధాల లభ్యత, వైద్య సిబ్బంది విధుల నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు.ముఖ్యంగా వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర స్నానం ఆచరించి స్వామి వారిని దర్శించుకున్న శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి



**భూపాలపల్లి/కాళేశ్వరం మీడియా టుడే మే24:**
జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు ఆదివారం శాసనసభ్యులు చదువుకోడు మల్లారెడ్డి ఆదివారం కాళేశ్వరంలో జరుగుతున్న అంత్య పుష్కరాల్లో పాల్గొని పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వరం లోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ స్వామిని మనసారా కోరుకుంటూ స్వామివారి కృప దీవెనలు ఎల్లవేళలా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## ధాన్యం కొనుగోలులో అగ్రగామిగా నిజామాబాద్ జిల్లా

**జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన మంత్రులు, సీ.ఎస్**

**రికార్డు స్థాయిలో 6.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**96 శాతం మేరకు పూర్తయిన ధాన్యం కొనుగోళ్లు**



**నిజామాబాదు మే24 (మీడియా టుడే ప్రతినిధి):**
వరి ధాన్యం కొనుగోలులో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలువడం పట్ల మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరి ధాన్యం సేకరణ, జొన్న, మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్ష జరిపారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే 96శాతం మేర 6.62 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ పూర్తి చేయడం పట్ల కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు సంబంధిత అధికారులను అభినందించారు. వేసవి తీవ్రత, హమాలీల కొరత వంటి అనేక ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ, లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు జరపడం అభినందనీయం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. యాసంగి -- 2026 సీజన్ కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరపాల్సి ఉండగా, ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ళు పూర్తయ్యాయని వివరించారు. ఇందులో ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే సుమారు 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని గణాంకాలు వెల్లడించారు. ఇతర జిల్లాలలో కూడా ధాన్యం సేకరణను వేగవంతం చేసి, ఈ నెలాఖరు నాటికి అన్ని చోట్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. గడిచిన మూడు సీజన్ ల నుండి స్వతంత్ర భారత దేశంలోనే ప్రభుత్వ పరంగా రైతుల నుండి అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ అగ్రభాగాన నిలుస్తోందని గుర్తు చేశారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో యాసంగిలో 8575 కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి పెద్ద ఎత్తున ధాన్యం సేకరిస్తున్నామని వివరించారు. సేకరించిన వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి రైతుల ఖాతాలలో రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు జమ చేశామని అన్నారు. ధాన్యం సేకరణ తుది దశకు చేరిన దృష్ట్యా, ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ రైతుల నుండి మిగిలిన ధాన్యం నిల్వలను సైతం వేగంగా కొనుగోళ్ళు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ఒకవేళ వర్షాలకు ధాన్యం తడిసినా, దానిని ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఈ మేరకు రైతులకు భరోసా కల్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే, నేరుగా తమ దృష్టికి తేవాలని అన్నారు. తాలు, తరుగు పేరిట ఎక్కడైనా మిల్లర్లు, ట్రేడర్లు రైతులకు నష్టం చేకూర్చేలా వ్యవహరిస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. మరో వారం రోజుల పాటు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పంట కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, వరి పంట కోసిన అనంతరం కొంతమంది రైతులు వరి కోయ్యలకు నిప్పు పెడుతున్నారని, ఇది పర్యావరణానికి హాని కలిగించడంతో పాటు భూసారం దెబ్బతింటుందని, ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఏర్పడుతోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వరి కోయ్యలకు నిప్పు పెట్టకుండా రైతులకు గ్రామగ్రామాన విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, చిత్రారామచంద్రన్, దివ్య దేవరాజన్ తదితరులు ఈ నెల 25 నుంచి ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించే మహిళా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రోజువారీగా చేపట్టాల్సి ఉన్న కార్యక్రమాలను తెలియజేస్తూ, మహిళా సంక్షేమ వారోత్సవాలను నిర్దేశిత షెడ్యూల్ మేరకు నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరాస్వామి, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి, డీడబ్ల్యూఓ పద్మ, సీ.పీ.ఓ రతన్, ఎ.పీ.డీ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి బృందం

**అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు పూర్తి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు.- ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు,**

**ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్**




**ములుగు జిల్లా మే24( మీడియా టుడే)**
జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా సంక్షేమ కార్యక్రమాలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయనంతగా ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రంలోని రైతుల నుంచి కొనుగోలు చేయడమే కాక వారికి రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం కావడమే కాక నేల సారవంతత కోల్పోతుందని దీనిపై అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్– గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులు వేచి ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఎం సివిల్ సప్లయ్ కృష్ణవేణి, డి డబ్ల్యు ఓ ప్రేమ లత, సి పి ఓ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
జిల్లాలోని వరి ధాన్యం కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (మహిళా సంక్షేమ కార్యక్రమాలు) అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయనంతగా ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రంలోని రైతుల నుంచి కొనుగోలు చేయడమే కాక వారికి రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం కావడమే కాక నేల సారవంతత కోల్పోతుందని దీనిపై అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్.పి.డి.జానకి తో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులు వేచి ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. మిల్లర్ లు కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన లారీల నుండి ధాన్యం జాప్యం దిగుమతి లేకుండా దిగుమతి చేసుకోవాలని కలెక్టర్ మిల్లర్ లకు స్పష్టం చేశారు. ముందుగానే అవసరమైన హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, స్టోరేజి స్పేస్ కూడా సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఆన్ లోడింగ్ సమస్యలు ఎదురు కాకుండా జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .ఎల్.బి.హరిప్రియ,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,పౌర సరఫరాల సంస్థ డి. ఎం.రవి నాయక్,ట్రాన్స్పోర్ట్ అధికారి రఘు,మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ నియోజకవర్గం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాస్టిన్ కులస్తుల ఐక్యవేదిక బహిరంగ సభలో పాల్గొన్న

**కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్**

**మునగాల మే 24 (మీడియా టుడే)–:**
మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాస్టిన్ కులస్తుల ఐక్యవేదిక బహిరంగ సభలో మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రధానంగా మాస్టిన్ కుల సభ్యులు ఎదుర్కొంటున్న సమస్య కుల ధృవీకరణ పత్రంలో మాస్టిన్ కులాన్ని పొందుపరచాలని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలలో లబ్ధిదారులకు సరైన లబ్ధి ఈ మాస్టిన్ కులానికి చేకూర్చట్లేదు అని ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రత్యేక కేటాయింపు చేయాలని, వివక్షతకు గురి అవుతున్నారని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా ఆదరణ కరువై సహకారం కోసం ఎదురుచూస్తున్న ఈ మాస్టిన్ కులాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని వారికి ప్రభుత్వ పథకాల కేటాయింపులలో సమానత్వం కల్పించాలని కోరారు . బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాస్టిన్ కులాన్ని అన్ని విధాలుగా ఆదుకున్నదని గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాస్టిన్ కులానికి అన్ని విధాల సహకరించామని కోదాడ పట్టణంలో సాలార్జంగ్ పేట, అంబేద్కర్ కాలనీలలో సభలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఇండ్ల స్థలాల కేటాయింపు చేశామని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలలో అన్ని కులాల వారిగానే మాస్టిన్ కులానికి సమానత్వాన్ని కల్పించామని తెలియజేశారు , కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని అన్ని కులాల వారికి అన్ని విధాల అండగా ఉన్నదని కొనియాడారు మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సీ కుల జాబితాలో మాస్టిన్ కులాన్ని చేర్చే విధంగా పోరాడతానని తెలియజేశారు



## ఇలేగాం గ్రామంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

**భైంసా మే 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



ఇలేగాం గ్రామానికి చెందిన కాగిలే లక్ష్మణ్ ఆయనకు కొంత కాలంగా ఛాతీ నొప్పి సమస్యలతో బాధపడుతున్నాడు జీవితం పై విరక్తి చెంది వ్యవసాయ క్షేత్రంలో చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందారని గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్సై సుప్రియ పేర్కొన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## 21 ఏళ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనం



**నడిగూడెం, మే 24( మీడియా టుడే)–:**

మండలం లోని తెల్లబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004–05 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 21 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం పేరిట ఆదివారం కలుసుకున్నారు. ఒకరినొకరు పలకరించుకుంటూ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందంగా గడిపారు. ఈ వేడుకకు హాజరైన నాటి గురువులు మాట్లాడుతూ.. ఎంత ఎదిగినా ఒదిగి ఉంటూ, స్నేహాన్ని కాపాడుకుంటున్న పూర్వ విద్యార్థులను చూడటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని కొనియాడారు.అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఈ పాఠశాల లో బోధించి మరణించిన ఉపాధ్యాయుల శాంతి కొరకు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, శేఖర్,ఉపాధ్యాయులు రమాదేవి,లింగారెడ్డి, జాని, జానయ్య, జానకి రాములు, సత్తార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన చిర్ర రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 24:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మెంబర్షిప్ ఇంచార్జిగా నియమితులైన శంబిపూర్ రాజు ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి, ప్రతి డివిజన్‌లో బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కలిసి పనిచేయాలని చర్చించారు. ఉద్యమ కాలం నుండి పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు సముచిత గుర్తింపు రావాలని, పార్టీ బలోపేతంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ సిద్ధాంతాలను మరింత బలంగా ప్రజలకు చేరవేయాలని అభిప్రాయపడ్డారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కార్యకర్తల భాగస్వామ్యం వంటి పలు అంశాలపై సానుకూలంగా చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్‌తో పాటు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మిద్దెల మల్లారెడ్డి, గణేష్ రెడ్డి, బాబూమోహన్, మల్లేష్ మరియు యువ నాయకులు మాజిద్, సంతోష్, జువేద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం కోసం భర్తను అంతం చేశారా..? సంచలనంగా మారిన నారాయణఖేడ్ ఘటన

**నారాయణఖేడ్, మే 24:**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో సంచలన హత్య కేసు వెలుగులోకి వచ్చింది. గంగాపూర్ గ్రామానికి చెందిన ముత్యంరెడ్డి మృతి ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. అక్రమ సంబంధానికి అడ్డుగా మారాడనే కారణంతోనే ముత్యంరెడ్డిని హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నట్లు సమాచారం.గత తొమ్మిది రోజులుగా ముత్యంరెడ్డి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు నారాయణఖేడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా ముత్యంరెడ్డి భార్య కల్పనపై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు, ఆమెతో పాటు పండరి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.కల్పన ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తుండగా, మానూరు మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన గైనీ పండరితో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ సంబంధానికి ముత్యంరెడ్డి అడ్డుగా మారడంతో హత్యకు పాల్పడ్డారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ ఘటన నారాయణఖేడ్ ప్రాంతంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల అధికారిక ప్రకటన అనంతరం వెల్లడికానున్నాయి.

# పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

### -సిక్కుల కాలనీలో కేక్ కట్ చేసి, ఆహార పొట్లాలు పంపిణీ చేసిన సంగీత ఖాందేశ్



**-మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 24 :**

పీసీసీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ యొక్క జన్మదినం సందర్భంగా ప్రముఖ న్యాయవాది, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సంగీతా ఖాందేష్ ఆధ్వర్యములో ఆర్మూర్ పట్టణములో మహేష్ కుమార్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి మహేష్ కుమార్ గౌడ్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా పట్టణములోని సిక్కుల కాలనీలో ఆహార పొట్లాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న వారందరికీ కేక్ తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంగీత ఖాందేశ్ మాట్లాడుతూ పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ సామాన్య కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తారని కొనియాడారు. ఆయన నాయకత్వములో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, యువజన కాంగ్రెస్ నాయకులు గోక శరత్, బండారి నరేశ్, గంగా మోహన్, అంబల దామోదర్, మేతబ్ సింగ్, సత్య నారాయణ, కోటేశ్వర్, హార్భజన్ సింగ్, పుష్ప, సంజన, మాధవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 24, 2026:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని జైపూర్ మండలం ముదిగుంటలో గల బి. ఎస్.వై. రైస్ మిల్, ఇందారంలో గల వరలక్ష్మీ రైస్ మిల్, బాలాజీ రైస్ మిల్, సుముఖ రైస్ మిల్ గోదాం, కుందారం లోని అన్నపూర్ణ రైస్ మిల్ లను ఆర్.ఐ. తిరుపతి తో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. లారీలు వేచి ఉండకుండా తిరిగి పంపించాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. సి. ఎం. ఆర్. లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా రైస్ మిల్లుల యజమానులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.హాజీపూర్ మండల కేంద్రంలోని గాయత్రి రైస్ మిల్ ను జిల్లా పౌర సారఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.లక్షెట్టిపేట మండలంలో గల శ్రీరామ రైస్ మిల్, శ్రీరామచంద్ర రైస్ మిల్, శివ సాయి రైస్ మిల్, శ్రీ శివరామకృష్ణ రైస్ మిల్ లను జిల్లా



పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు.అనంతరం దండేపల్లి మండలంలోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్, రాధాకృష్ణ రైస్ మిల్, రామ్ లక్ష్మణ్ రైస్ మిల్, జయలక్ష్మి రైస్ మిల్ లను జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, మండలం పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. లక్ష్మీనరసింహ గోదామును సందర్శించి ధాన్యం తరలింపు, నిల్వ లకు సంబంధించి అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని గుర్తించిన గోదాములకు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎంనేత పెరుమాళ్ళు మృతి

### సిపిఎంరాష్ట్ర నాయకులు పోతినేని,బండి రమేష్ నివాళి

**నేలకొండపల్లి మే 24 మీడియా టుడే**

మండలంలోని రాజారాంపేట గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నేత పోతనబోయిన పెరుమాళ్ళు(65) ఆదివారం గుండెపోటుతో మరణించారు. ఆదివారం ఉదయం ఆయన తీవ్ర అస్వస్థకు గురి కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే పెరుమాళ్లను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య ఉన్నారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతనబోయిన పెరుమాళ్ళు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. పార్టీ కార్యక్రమాలు



ఏవి ఎక్కడ జరిగిన అలుపు సొలుపు లేకుండా హాజరై జెండా మీద ప్రగాఢ విశ్వాసాన్ని, అభిమానాన్ని, ఉద్యమ స్ఫూర్తిని చాటుకునేవారున్నారు. ఆయన తుది శ్వాస వరకు ఎర్రజెండా మీద ఎనలేని అభిమానంతో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఆయన ఆకస్మిక మరణం పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి తీరని లోటు అన్నారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, మందడపు మురళీకృష్ణ, కట్టేకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి తదితరులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఏలూరి ని కలిసిన తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యవర్గం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో ) రాష్ట్ర అధ్యక్షులు, టీజీజాక్ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావును తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలుసుకుంది.తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీకాంత్ కార్యదర్శి డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఏలూరి శ్రీనివాసరావుతో భేటీ అయి, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై కూలంకషంగా చర్చించింది.ప్రధాన చర్చనీయాంశాలు: సర్వీస్ రూల్స్ మరియు ప్రమోషన్లు:రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ హెల్త్ డాక్టర్లు తమ సర్వీస్ రూల్స్ మరియు ప్రమోషన్ల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను టీజీవో అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లారు. టీజీవోతో కలిసి సంయుక్త కార్యాచరణ:డాక్టర్ల సమస్యల పరిష్కారానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో )తో కలిసి నడవాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.అఫిలియేషన్‌పై ప్రాథమిక చర్చ:తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్‌ను టీజీవోకు అనుబంధ (ఆఫిలిటెడ్ ) సంఘంగా చేర్చి, కలిసి ప్రయాణించాలని ప్రాథమికంగా చర్చించారు. ఈ సంయుక్త కార్యాచరణను ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించాలని ప్రతినిధులు ఒక తీర్మానానికి వచ్చారు. వైద్యుల సేవలను కొనియాడిన ఏలూరి



శ్రీనివాసరావు:వైద్యుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ .ప్రజల ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అత్యంత ఓర్పుతో అందిస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. డాక్టర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రమోషన్లు, సరైన సర్వీస్ రూల్స్ కల్పించేలా ప్రభుత్వంతో చర్చించి, సమస్యల పరిష్కారానికి గట్టిగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. టీజీవో అధ్యక్షుడి హామీ పట్ల పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ తీవ్ర హర్షం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ రాంబాబు,డాక్టర్ శ్రీనివాస్, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, , డాక్టర్ రమేష్,డాక్టర్ రత్న మనోహర్, డాక్టర్ సాయి, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ స్రవంతి,డాక్టర్ నవ్య కాంత్,డాక్టర్ అవినాష్, డాక్టర్ అర్జున్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని: ప్రమీల



**హైదరాబాద్ మే 24(మీడియా టుడే)**
హిమాయత్ నగర్ మాగ్దూన్ భవన్ లో ఈనెల 25 26 తేదీల్లో జరిగే రాష్ట్ర ప్రజానాట్యమండలి మహాసభలను జయప్రదం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, వెంకటాచారి కోరారు. స్వాతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటంలో మరియు ప్రత్యేక తెలంగాణ పోరాటంలో పాల్గొని అనేక ఆటపాట మాటల ద్వారా తమ గళాలు వినిపించి నిత్యం ప్రజా సమస్యల కోసం పాటలు వినిపించే తెలంగాణ ప్రజానాట్యమండలి మహాసభలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు.కల కల కోసం కాదు కలప్రజల కోసం అని వృత్తి కళాకారులకు అండదండగా నిలుస్తూ అనేక పోరాటాల్లో ముందు భాగంలో ప్రజానాట్యమండలి నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంబటి బాపిరాజు,దండు రమేష్,సైదమ్మ,మాధవి,రమా తార,మహాలక్ష్మి, నరసమ్మ, అండాలు, ఐలయ్య,ఇస్తారి,సోమరాజు,టిక్కమ్మతదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మీడియా టుడే /మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మే 24**
కీసర ప్రభుత్వ పాఠశాల 1999-2000 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కీసరలో ఘనంగా నిర్వహించారు. చాలా సంవత్సరాల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో గడిపిన రోజులు జీవితంలో మరపురాని మధురస్మృతులుగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.

## హంగీర్గా (ఖ) గ్రామంలో తెలంగాణ రక్షణ సేన TRS పార్టీ జెండా ఎగరేసిన నారాయణఖేడ్

**నియోజకవర్గ ఇంచార్జ్ బాపు మల్ శెట్టి**

**నారాయణఖేడ్ అబ్జర్వర్ శివశంకర్ పాటిల్**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండలం మండలం హంగీర్గా (ఖ) గ్రామంలో తెలంగాణ రక్షణ సేన ౨=ా పార్టీ వ్యవస్థాపకులు పార్టీ అధ్యక్షులు గౌరవ శ్రీమతి 20 నుండి జూన్ 2 తేదీ వరకు ప్రతిరోజు జెండా పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున జండా కార్యక్రమం చేయడం జరిగింది తిరిగి వైద్యం శ్రీగ విద్య కవితమ్మ ఆదేశం మేరకు మే 20 నుండి జూన్ 20 తేదీ వరకు ప్రతి గ్రామంలో జెండా పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున జెండా కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాపు మల్ శెట్టి మరియు శివశంకర్ పాటిల్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక కవితమ్మ ముఖ్యమంత్రి అయినంక ఉచిత వైద్యం ఉచిత విద్య .రైతులకు ఉచిత మని కోరారు కరెంట్ .తెలంగాణ ఉద్యమకారులకు ఆదుకుంటామని కోరారు ఈ కార్యక్రమంలో మాణిక్యం . సంధాని భాస్కర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి శ్రీశైలం దిరాజ్ ప్రశాంత్ కిషన్ సింగ్ బాపు వైద్యనాథ్ బాశెట్టి సోమనాథ్ రామన్న బండెప్ప రామన్న విట్టల్ శంకర్ చెన్నప్ప శివకుమార్. మొతిరం హరి సింగ్ రమేష్ పండరి గాలెప్ప గణపతి తుకారం అడెప్పా సుభాష్ గురప్ప దావీదు రమేష్ సుక్కప్ప. సాయిలు . స్వామి దాస్ . రాజు. నర్సింలు. ఏసప్ప భారీగా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సౌత్ జోన్ లాక్రోస్ క్రీడాలో రాష్ట్రంకు గోల్డ్, సిల్వర్ మెడల్స్.



**మహబూబ్‌నగర్. మే24(,మీడియా టుడే):-**
చెన్నైలో జరుగుతున్న తొలి అండర్-19 సౌత్ జోన్ లాక్రోస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం ఫస్ట్ లాక్రోస్ సౌత్ జోన్ నేషనల్ చెన్నైలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని రాష్ట్ర జట్టు కెప్టెన్ ఎన్. కృష్ణ నాయకత్వంలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర మహిళల జట్టు మొదటి స్థానం. పురుషుల జట్టు రెండవ స్థానమును కైవసం చేసుకోవడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర జట్టు క్రీడాకారులు శ్రీను, నవీన్ ,దివాకర్, వెంకటేష్, పరమేష్ ,రామ్ చరణ్ ,దుర్గా సాయి, సాయిరాం, శివ, ఈశ్వర్, గౌతమ్, క్రీడాకారులను అనుదీప్ రెడ్డి పిఈటి శ్రీనివాస్ అభినందించారు.తెలంగాణ జట్టు మొదటి మ్యాచ్‌లో పుదుచ్చేరిపై 7-0 తేడాతో ఘన విజయం సాధించింది. అనంతరం కేరళ జట్టును 6-2తో ఓడించింది. మరో మ్యాచ్‌లో తమిళనాడుపై 5-1 తేడాతో విజయం నమోదు చేసింది. తమిళనాడు ఓస్ట్ టైం1-3 ఓడించి. తెలంగాణ టీం ఫైనల్ కు చేరుకుంది ఫైనల్ లో ఏపీ, తెలంగాణ టీంలు హోరా హోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ చివరికి ఏపీ 4-2 పాయింట్లు తేడాతో తెలంగాణ రెండవ స్థానం కైవసం చేసుకోవడంతో ఎంతో అభినందనీయం అని రాష్ట్ర లాక్రోస్ అసోసియేషన్ క్రీడాకారులను అభినందించారు.

# ,మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 24:**
రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ మహాసభలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ,చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ భీమ్ భరత్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ సోదరీమణులతో కలిసి పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్‌మాట్లాడుతూ "మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ,మహిళల ఆర్థిక, సామాజిక,రాజకీయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని,మహిళల శక్తి దేశ ప్రగతికి పునాది అని నమ్ముతూ,మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.మహిళ ఒక కుటుంబానికి మాత్రమే కాదు,సమాజ నిర్మాణానికి కూడా మూలస్తంభమనే భావనతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు సమాన హక్కులు,గౌరవం,అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని,మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలిచి నాయకత్వం వహించేలా ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అని అన్నారు.మహిళ సాధికారత అంటే కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదు... మహిళలకు ఆత్మవిశ్వాసం,ఆర్థిక స్వావలంబన,సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించడం అని,ఈ లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ,ఉపాధి,విద్యా అవకాశాలను అందిస్తోందని తెలిపారు,మహిళ శక్తి బలపడితే కుటుంబం బలపడుతుంది ,కుటుంబం బలపడితే సమాజం అభివృద్ధి చెందుతుంది అనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని వివరించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోటి 35 లక్షల రూపాయల దొంగతనం కేసులో పోలీసుల పురోగతి

**చిలపల్లి వరుస చోరీల కేసులను ఛేదించిన మెదక్ పోలీసులు - కోటి ముప్పై ఐదు లక్షల విలువైన బంగారం, వెండి వస్తువుల రికవరీ**

**విలువైన బంగారాన్ని బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి- విశేషంగా కృషి చేసిన పోలీసు బృందాలకు రివార్డులు**

**మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 24**
మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం చిలపల్లి గ్రామంలో వరుసగా జరిగిన చోరీల కేసులను మెదక్ జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. దొంగిలించబడిన భారీ మొత్తంలో బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. పూర్తి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడిస్తూ... ఈ నెల 14వ తేదీ రాత్రి గ్రామంలోని తాళం వేసిన ఐదు ఇండ్లను లక్ష్యంగా చేసుకున్న దుండగులు తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారు. సుమారు 109 తులాలు 9 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండున్నర కిలోల వెండి వస్తువులు, రూ.19 వేల నగదు అపహరించారు. మరో ఇంట్లో మూడు తులాల బంగారం దొంగిలించారు. ఘటనపై కేసులు నమోదు చేసిన పోలీసులు దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు, గూఢచారి సమాచారంతో నిందితులను గుర్తించి రామాయంపేట సమీపంలో చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి 929.7 గ్రాముల బంగారం, 1.7 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు జాదవ్ జైరాం నాయక్ అలియాస్ జెమ్లా నాయక్‌పై ఇప్పటికే పలు జిల్లాల్లో అనేక చోరీ కేసులు ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. శంకరంపేట-ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు కేసులతో పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో జరిగిన మరో 12 కేసులను కూడా నిందితుడు ఒప్పుకున్నాడు. మొత్తం 17 కేసుల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా వారిని త్వరలో అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు. నిందితులను వేగంగా పట్టుకున్నందుకు బాధితులు రాములు, మాణిక్ రెడ్డి జిల్లా ఎస్పీతో పాటు కేసు దర్యాప్తు చేసిన పోలీసు సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బాధితుడు రాములు మాట్లాడుతూ తమ బంగారం మళ్లీ దొరుకుతుందని ఆశించలేదని, దొంగతనం జరిగినప్పటి నుంచి పోలీసులు అండగా నిలిచి ధైర్యం చెప్పారని తెలిపారు. రాత్రింబవళ్లు కష్టపడి కేసును ఛేదించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కేసులో విశేషంగా కృషి చేసిన ఐదు ప్రత్యేక బృందాల సిబ్బందికి రివార్డులు, నగదు పురస్కారాలు అందజేశారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన బంగారాన్ని బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని అవగాహన కల్పించారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు రేణుక రెడ్డి, జార్జ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు శంకర్, ప్రవీణ్ రెడ్డి, పోచయ్య, సీసీఎస్ బృందం, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ శివార్లలో పేకాట స్థావరం గుట్టురట్టు

**-చీతా ఫోర్స్ మెరుపు దాడి పోలీస్ కమీషనర్ వెల్లడి**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 24 :**
ఆదివారం నాడు ఆర్మూర్ లోని చేపూర్ గ్రామం లో జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నిఘా తీవ్రం చేసిన పోలీసులు, తాజాగా ఆర్మూర్ పరిధిలో ఒక పెద్ద పేకాట స్థావరాన్ని బట్టబయలు చేశారు. పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు, సి సి ఎస్, ఏసీపీ మస్తాన్ అలీ ప్రత్యక్ష పర్యవేక్షణలో చీతా ఫోర్స్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చేపూర్ శివార్లలో గల సాయన్న ఫామ్ హౌస్ లో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్టు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. ఈ సమాచారంతో చీతా టీం సభ్యులు అత్యంత వ్యూహాత్మకంగా, అకస్మాత్తుగా మెరుపు దాడి, సాయన్న ఫామ్ హౌస్‌ను చుట్టుముట్టారు. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించిన జూదరులను సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు.పట్టుబడిన నిందితులు, రికవరీ వివరాలు ఈ మెరుపు దాడిలో పోలీసులు ముగ్గురు 3 పేకాట రాయుళ్లను సంఘటనా స్థలంలోనే అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి కింది కింది సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నగదు: రూ. 18,300/- పద్దెనిమిది వేల మూడు వందల రూపాయలు వాహనాలు జూదం ఆడటానికి వచ్చిన వారు ఉపయోగించిన 2 క్రేటా కార్లు మొబైల్ ఫోన్లు, కమ్యూనికేషన్ కోసం వాడిన 3 సెల్ ఫోన్లు తదుపరి చట్టపరమైన చర్యలు దాడులు విజయవంతంగా ముగిసిన అనంతరం, పట్టుబడిన ముగ్గురు నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు, కార్లు, సెల్ ఫోన్లను చీతా ఫోర్స్ సిబ్బంది. తదుపరి విచారణ చట్టపరమైన చర్యల నిమిత్తం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి అప్పగించారు. ఆర్మూర్ పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ వారి హెచ్చరిక జిల్లా వ్యాప్తంగా ఫామ్ హౌస్‌లు, తోటలు లేదా రహస్య ప్రదేశాలలో ఎలాంటి జూదం, పేకాట క్లబ్బులు నిర్వహించినా, చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు పీడీ యాక్ట్ వరకు ఉంటాయని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మెదక్ అడిషనల్ ఎస్పీ ఆకస్మికతనికి నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు

**బక్రీద్ ప్రత్యేక చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 24**
మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ మాఫ్టీలో, ప్రైవేట్ వాహనంలో తిరుగుతూ పోలీసు స్టేషన్లు, బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నారు.ఈ క్రమంలో ఆదివారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని అదనపు ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించారు. చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ విధానం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత అనుమతి పత్రాలు, రవాణా ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది ట్రాఫిక్ బ్యాటన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.

## స్థలాలు పోయిన ఉద్యోగాలు వస్తాయన్న ధీమాతో వారి నిర్ణయానికి అడ్డు చెప్పలేదు

**ఏకో టౌన్షిప్ పేరుతో చెత్త డంపు యార్డు కోసం అప్పగిస్తే చూస్తూ ఊరుకోం**

**బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్**



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే24** స్థలాలు పోయిన ఉద్యోగాలు వస్తే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని ధీమాతో వారి నిర్ణయానికి అడ్డు చెప్పలేదు అని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆ భూములను పరిశ్రమల స్థాపనకు కాకుండా ఏకో టౌన్షిప్ పేరుతో చెత్త డంపు యార్డు కోసం అప్పగిస్తే చూస్తూ ఊరుకోబోమని సిద్ధాపూర్ గ్రామ ప్రజలతోపాటు పరిసర గ్రామాలైన ఏనుగుమడుగు తండా,కొడిచెర్ల తండా,ఎస్బి పల్లి,కొడిచర్ల ,పెంజర్ల ఇనుముల్నర్వ గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామ శివారులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ఏర్పాటు చేసిన సుమారు 330 ఎకరాల టీజీఐఐసీ స్థలాన్ని ఏకో టౌన్షిప్ కోసం కేటాయించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలియజేశారు .ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని చెప్పారు

# గంగను తేనా మీ సేవకు

**లక్ష్మీదేవి లక్కీ చాన్స్.. సాధించిన శంకరుడు**

**లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ భూసేకరణకు రూ. 587 కోట్ల కేటాయింపు**

**ప్రకటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**షాద్ నగర్ రాజకీయాల్లో నయా చరిత్రను లిఖించిన "వీర్లపల్లి శంకర్"**

**తన పేరును సార్ధకం చేసుకున్న శంకర్**



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే23**
పట్టు వదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్ళాడు..లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను భుజాన వేసుకొని ఎప్పటిలాగే మంత్రులను కలిశాడు..అంతటితో ఆగక ముఖ్యమంత్రితో తరచూ కలుస్తూ భేటి అయ్యాడు..మొత్తానికి అనుకున్నది సాధించాడు.. తన మదిలో ఉన్నది ప్రజల గుండెల్లో చిరకాల వాంఛగా నిలిచినది సాధించే విధంగా..ఎంతోకాలంగా అన్నదాతలు ఎదురుచూస్తున్న "కేపీ లక్ష్మీదేవి పల్లి" రిజర్వాయర్ కు ఒక రూపాన్ని ఇచ్చాడు..ఒక క్లారిటీ తెచ్చాడు..తాను మాటల ఎమ్మెల్యేను కాదని..చేతల ఎమ్మెల్యేను అని మరోసారి నిరూపించాడు..ఏదైతేనేం తొలివిడత రూ. 587 కోట్లతో లక్ష్మీదేవి పల్లి భూసేకరణ కార్యక్రమం ప్రారంభం కాబోతోంది..మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ప్రకటన సాక్షిగా..ఈ రిజర్వాయర్ రూపాన్ని సంతరించుకోబోతుంది..దీనికి కారణం మన పట్టు వదలని విక్రమార్కుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..మొత్తానికి శంకరుడు గంగను వదలబోతున్నాడు..నియోజకవర్గంలో సాగు నీటి సమస్యకు పరిష్కారాన్ని ఇవ్వబోతున్నాడు..గరళాన్ని మింగి గంగను వదిలాడు ఆనాటి శంకరుడు..భారాన్ని భుజాల మీద మోస్తూ గంగను వదులుతున్నాడు ఈనాటి శంకరుడు..వీర్లపల్లి అప్రతిహాత విజయ యాత్రకు ఇది ఒక మచ్చుతునక..అన్నదాతల దృష్టిలో మూకుమ్మడిగా మెచ్చుతునక.. లిశంకరన్నా.. హాట్సాఫ్..

## జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట

**సీజన్ 2 విజేతలకు బహుమతి అందజేసిన**

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**ఎన్జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టుకు**

**రూ.1 లక్ష బహుమతి అందజేసిన నిర్మలా జగ్గారెడ్డి**




**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే బ్యూరో, మే 24.**
సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన "జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్--సీజన్ 2" ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎన్జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకోగా, రన్నరప్గా నిలిచిన నిరంజన్--11 పటాన్చెరు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు.అదేవిధంగా టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ బ్యాట్స్మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విభాగాల్లో ప్రత్యేక నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ పర్యవేక్షణలో, నిర్వాహకులు సర్ఫరాజ్, అజర్, ఫహీం, యబా, ఇమ్రాన్ సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

**"క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి"**

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు--ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని ఆమె అన్నారు.

**ఇండోర్ స్టేడియానికి రూ.10 కోట్లులి**

సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి జగ్గారెడ్డి సహకారంతో రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు నిర్మల జగ్గారెడ్డి వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ హఫీజ్ షేక్ షఫీ, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క - సన్ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి**

**గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు - మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి**

**ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 24**
పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మెదక్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల మంత్రివర్గం సన్ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో టామ్టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ తరపున అవసరమైన ఖర్చులను రీయింబర్స్మెంట్ చేస్తామని తెలిపారు.100 శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మంత్రివర్గం సన్ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానంద, డీఎస్పీలు , రైస్ మిల్లుల యజమానులు , సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలను తిప్పికొడతాం

**కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కొడ్స్ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కనీస వేతనాల్లో శాస్త్రియత ఎక్కడ?**

**మే 30న సీఐటీయూ వ్యవస్థపాక దినోత్సవం సందర్బంగా గ్రామలో జెండా ఆవిష్కరణలు**

**సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**




**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 24**
సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ సమావేశం కేవల్ కిషన్ భవన్లో జిల్లా అధ్యక్షురాలు బాలమణి అధ్యక్షతన జరిగింది. లిఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ...కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నెత్రుత్వంలోని చీణూ ప్రభుత్వం కార్మికుల హక్కులను పెట్టుబడిదారులకు కట్టబెట్టుతుందని అన్నారు. పెట్టుబడిదారుల ప్రయోజనలు తప్ప కార్మికుల ప్రయోజనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కొడ్స్ గా మర్చిందని అన్నారు.లేబర్ కొడ్స్ ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని కేద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కొడ్స్ కార్మికుల పాలిట ఊరి తాళ్లుగా మారినాయని అన్నారు.కార్మికులపై పని భారం పెంచే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని అన్నారు. కార్మికులు హక్కుల కోసం పోరాడుతుంటే అణచివేస్తున్నారని అన్నారు.బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదమని ఉపన్యాసం చెపుతున్న రేవంత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబడ్ కొడ్స్ రాష్ట్రంలో ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో లేబర్ కొడ్స్ అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలు పెంచుతు ప్రకటించిందని, కనీస వేతనాల పెంపులో శాస్త్రీయ లేదని అన్నారు.కనీస వేతనాలు పెంచడమంటే ఉన్న వేతనాలను తగ్గించడమేనా అని అన్నారు .కనీస వేతనం లెక్కిం చాలంటే కార్మికుల కుటుంబ కనీస అవసరాలు పరిగణలోకి తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వం ఎందుకు చేయలేదని అన్నారు.కార్మికుల వేతనాలను రాష్ట్రంలో 3 జోన్స్ గా విభజించిందాన్ని అయన ఖండించారు. కాంట్రాక్టు లేబర్ జివో 11 ప్రకారం రాష్ట్రంలో 13,098 నుండి 23,683 వేతనాలు పొందుతూన్నారని అన్నారు. కానీ ప్రభుత్వం పెంచిన కనీస వేతనాలు స్వల్పంగా పెరిగినయని ప్రభుత్వం చెపుతున్నట్లు గణనియంగా పెరగలేదని అన్నారు.కార్మిక సంఘాలు, కనీస వేతనాల సలహా మండలి సిఫారసులను పరిగణలోకి ఎందుకు తీసుకోలేదని అన్నారు.పెరిగిన ధరలు, 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్ట్రాయిడ్ ఫార్ములా, సుప్రీం కోర్ట్ తీర్పులకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26000 లకు పెంచాలని డిమాండ్ చేశారు. మే 30 న సీఐటీయూ 56వ వ్యవస్థపాక దినోత్సవం సందర్బంగా గ్రామ గ్రామన, పరిశ్రామిక ప్రాంతాలు, యూనియన్స్ దగ్గరక్ సీఐటీయూ జెండాలు ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి, లేబర్ కొడ్కు వ్యతిరేకంగా పోరాడాలని ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ప్రతిజ్ఞ చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఛీ=ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం, కోశాధికారి కె నర్సమ్మ,జిల్లా ఆఫీస్ బేరర్స్ ఏ మహేందర్ రెడ్డి, కె నాగరాజు, బస్వరాజు, గౌరయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ముకురాల గ్రామంలో పొలంలో పనిచేస్తుండగా కరెంటు కాటుకు బలైన యువ రైతు ప్రాణం



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 24**
కల్వకుర్తి మండలం ముకురాల గ్రామానికి చెందిన బి శివ అనే యువకుడు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ముకురాల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముకురాల గ్రామానికి చెందిన బి శివ తండ్రి పేరు బి వెంకటయ్య వయసు 32 సంవత్సరాలు వడ్డెర కులం గ్రామంలో వ్యవసాయం చేస్తూ ఉండేవాడు అతను మెహరం బేగం అనే యువతని ప్రేమించి పెళ్లాడడం జరిగింది మృతి చెందిన యువకుడికి ఇద్దరు సంతానం ఒక అబ్బాయి ఒక అమ్మాయి ఉన్నారని తెలిపారు సంసారంలో ఎలాంటి గొడవలు లేకుండా ఆదివారం రోజు ఉదయం 9 గంటల 30 నిమిషాల సమయంలో ముకురాల గ్రామ పరిధిలో బండమీద వడ్లు ఆరబెట్టడానికి తీసుకెళ్లడం జరిగింది వడ్లు ఆరబెట్టిన సందర్భంలో శివ దంపతులకు దాహం వేయడంతో సమీపంలోని గోరంట్ల ఎల్లయ్య తండ్రి లక్ష్మయ్య బోరు మోటర్ దగ్గర నీళ్లు తీసుకురావడానికి బయలుదేరారు అప్పుడు ఉదయం పది గంటలకు బోరు మోటర్ ఆన్ చేసి క్రమంలో ప్రమాదవశాత్తు బోరు మోటర్ సర్వీస్ వైర్ తగిలి కరెంటు షాక్ కొట్టగా శివ కుడి చేతికి ఎడమ చేతికి రెండు కాళ్ళకు కాలిన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు విషయం చూసిన గోరంట్ల ఎల్లయ్య అతని భార్యకు సమాచారం చేరవేయగా మృతుడి భార్య తల్లి బంధువులు వెళ్లి చూడగా కరెంట్ తగిలి చనిపోయి ఉన్నాడు ఈ క్రమంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి తెలిపారు

# వాల్మీకి మహర్షి ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవానికి హాజరైన మాజీ జడ్పీటీసీ

## బాసు శ్యామల హనుమంతు నాయుడు

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ( మే 24)**
గద్వాల జిల్లా కేంద్రంలో నల్లకుంట కాలనీలోనీ వాల్మీకి భవన్ లో జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన వాల్మీకి విద్యార్థుల నగదు ప్రోత్సాహక బహుమతుల ప్రధానో త్సవానికి వాల్మీకి నాయకులతో కలిసి బాసు శ్యామల హాజరై బహుమతులను ప్రధానం చేసి,విద్యార్థిని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అంతక ముందు వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులు అర్పించి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి కమిటీ సభ్యులు,ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా ఆర్థిక వారోత్సవం

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలి కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 24**
ఆదివారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 25 నుండి 30 వరకు జిల్లాలో "మహిళా ఆర్థిక వారోత్సవం" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, స్వయం సహాయక సంఘాల బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక పురోగతికి దోహదపడే విధంగా అవగాహన కార్యక్రమాలు, రుణ మేళాలు, మార్కెటింగ్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 25న అన్ని ొూఖీం, ూఖీం స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళా ఆర్థిక వారోత్సవంపై అవగాహన కల్పించనున్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని ూఒ+ం, ొూఖీం సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యక్రమాలపై చర్చించనున్నారు
మే 26 నుండి 30 వరకు మహిళా సంఘాల ద్వారా ఉత్పత్తుల ప్రదర్శనలు, బ్యాంక్ లింకేజీ కార్యక్రమాలు, రుణ మేళాలు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన, మార్కెటింగ్ అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మహిళా వ్యాపారవేత్తలకు అవసరమైన రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు, ప్రభుత్వ పథకాల అనుసంధానంపై ప్రత్యేక సహాయం అందించనున్నారు. మే 27న మహిళా వ్యాపారవేత్తలకు మున్సిపాలిటీలలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేవలు అందించనున్నారు. మే 28న ×మీ కార్యక్రమాలపై అవగాహన, ూఒ+ మహిళల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మే 29న రుణ మేళాలు, మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం, ూఒ+ం కు రుణాల మంజూరు కార్యక్రమాలు చేపట్టనున్నారు.
మే 30న ూవీఖీవీజు పథకం కింద క్రెడిట్ లింక్ సబ్సిడీ రుణాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన మహిళా సంఘాలకు ప్రయోజనాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే ఈ వారోత్సవ కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, మెప్మా పీడీ ఇందిరా, పంచాయతీరాజ్ ఈ నరసింహులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుడేటి రెడ్డి సంఘ కార్యవర్గం ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-మే 24:**



రాయికల్ :మండలం భూపతిపూర్ గ్రామంలో గుడేటి రెడ్డి రైతు సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా ఏనుగు కాశిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎల్లాల రాజేందర్ రెడ్డి, కార్యదర్శిగా ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా చిట్టెటి రఘునందన్ రెడ్డి, సలహాదారులుగా సోమ లక్ష్మారెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**షాద్‌నగర్, మే 24:**
ఈరోజు కురిసిన అకాల వర్షం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి రైతుల సమస్యలను పరిశీలించారు. మార్కెట్ యార్డులో నిల్వ ఉంచిన ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో రైతులు భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన విష్ణువర్ధన్ రెడ్డి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే పంట నష్టానికి తగిన పరిహారం అందించి, రైతులను ఇబ్బందులకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మార్కెట్ సెక్రటరీ తో విష్ణువర్ధన్ రెడ్డి గారు ఫోన్ లో మాట్లాడి రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని ఆయన అన్నారు. రైతులకు నష్టం జరిగితే రైతుల పక్షాన బిజెపి పార్టీ అండగా ఉంటూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. దాన్యం తడవకుండా షెడ్ లు ఎందుకు ఏర్పాటు చేయలేదు అని సెక్రటరీ గారిని ఫోన్ లో నిలదీయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్, కౌన్సిలర్ ప్యాట అశోక్,వంశీకృష్ణ,చేగు సుధాకర్ అప్ప, సర్పంచ్ బోయ అశోక్, సర్పంచ్ మూడవత్ రాజు నాయక్,అత్తాపురం మహేందర్ రెడ్డి, క్యామ మహేష్,అనిల్ కుమార్ గౌడ్, కిట్టు యాదవ్,శ్రావణ్,అందెల సందీప్, ప్రశాంత్,నడికూడ రవి యాదవ్, గుండ్ల అశోక్, కృష్ణ , నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు..

# అర్ధరాత్రి చెక్‌పోస్టులపై ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

**అక్రమ రవాణాపై ఉక్కుపాదం..**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, మే 24:**
బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పుల్కల్, ఎంఎన్ఆర్, కవలంపేట్, ఇంద్రకరణ్, కొండాపూర్, మునిపల్లి చెక్‌పోస్టులను సందర్శించిన ఎస్పీ అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి కీలక సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. విధుల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీల సమయంలో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించి లైట్ బ్యాటన్‌లను వినియోగించాలని సూచించారు. అదేవిధంగా బీట్, పెట్రోలింగ్ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసినా, అసత్య సందేశాలను ఫార్వర్డ్ చేసినా అలాంటి సంఘ విద్రోహ శక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని ఎస్పీ తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు - రోజురోజుకు పెరుగుతున్న వడదెబ్బ మరణాలు**

**ప్రజల్లోతీవ్ర ఆందోళన!**

**నేలకొండపల్లి మే 24 మీడియా టుడే**
ఖమ్మం జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు జిల్లా ప్రజలు విలవిలలాడిపోతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవ్వడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సాధార ణంగా మే నెల ముగింపు దశకు వస్తున్న తరుణంలో ఎం డ తీవ్రత తగ్గాల్సింది పోయి, ఏకంగా 46 డిగ్రీల మార్కు ను దాటేసి డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఉదయం 8:30 గంటల నుంచే మొదలవుతున్న ఎండ తీవ్రత, సాయశీత్రం 5:00 గంటల వరకు కూడా ఏమాత్రం తగ్గడం లేదు. తీవ్రమైన వడగాల్పుల కారణంగా జనం ఇళ్ల నుం చి బయటకు రావడానికే భయపడుతున్నారు. మరోవైపు జిల్లాలో ఎండల తీవ్రతకు అక్కడక్కడ వడదెబ్బ మరణా లు సంభవించడం కలకలం రేపుతోంది. పొలం పనులకు వెళ్లిన కూలీలు, అత్యవసర పనులపై మధ్యాహ్నం వేళ బయటకు వచ్చిన ప్రయాణికులు, వృద్ధులు వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు నమోదవుతు న్నాయి. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడం, ఉక్కపోతకు తోడు వేడి గాలులు బలంగా వీస్తుండటంతో సామాన్య ప్రజలు అస్వస్థతకు గురవుతున్నారు. స్థానిక ఆసుపత్రు ల్లో వడదెబ్బ లక్షణాలతో చేరుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది.



**రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు**
అధికారిక గణాంకాల ప్రకారం జిల్లాలోని పలు మండలాల్లో ఉష్ణోగ్రతలు ఎరుపు రంగు ప్రమాదకర స్థా యిని (45 డిగ్రీలు అంతకంటే ఎక్కువ) దాటేశాయి. జిల్లాలోనే అత్యధికంగా వైరా ప్రాంతంలో, ఖమ్మం రూరల్ పరిధిలోని పల్లెగూడెంలో అత్యధికంగా 46.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. వీటితో పాటు సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీపీ ప్రాంతంలో, కొణిజర్ల మండలం గుబ్బగుర్తిలో 46.0డిగ్రీల ఉష్ణోగ్రత నమోదై నిప్పు ల కుంపటిని తలపించాయి. నగర పరిధిలో చూసు కుంటే, ఖమ్మం అర్బన్ ఎన్ఎస్.పి. గెస్ట్ హౌస్ ప్రాంత 0లో 45.9 డిగ్రీలు, ఖానాపురం పి.ఎస్ ప్రాంతంలో 45.6, ప్రకాష్ నగర్ లో 45.3 చొప్పున భారీ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. అలాగే ముదిగొండ మండలం పమ్మిలో 45.8, బాణాపురంలో 45.5 గా నమోదైంది. చింత కాని, ఏన్కూరు ప్రాంతాల్లో 45.7 లతో ఎండ తీవ్రత కొనసాగింది. సత్తుపల్లి టౌన్, కల్లూరు, మధిర ప్రాం తాల్లో కూడా 45.5 మేర ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. ఇక తల్లాడ మండలం కుర్నవల్లిలో 45.2, పెనుబల్లి మండలం గౌరారంలో 45.2, బోనకల్ మం డలం రావినూతలలో 45.1, సింగరేణి మండలం కారేప ల్లి గేట్ వద్ద 45.1, రఘునాథపాలెం మండలం పంగి డిలో 45.1 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదై ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశాయి. జిల్లావ్యాప్తంగా దాదాపు అన్ని మండలాల్లోనూ కనీస ఉష్ణోగ్రతలు సైతం 34 నుంచి 37 డిగ్రీల పైనే ఉండటంతో రాత్రి పూట కూడా వేడి గాల్పులు తట్టుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ వేడి, వడదెబ్బ మరణాల దృష్ట్యా రాబోయే రోజుల్లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకూడదని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రయాణాల్లో ఉన్నవారు, బయట తిరిగే వారు తప్పనిసరిగా గొడు గులు, స్త్ర ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

**దీనచీ టెన్నిస్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి**

**బాసు హనుమంతు నాయుడు - మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్**

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 24)**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన దీనచీ టెన్నిస్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు పార్టీ నాయకులతో కలిసి,ముఖ్య అతిథిగా బాసు హనుమంతు నాయుడు హాజరై,గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీ బహుమతులను ప్రధానం చేశారు. టోర్నమెంట్ బహుమతి దాత బాసు హనుమంతు నాయుడుమొదటి బహుమతి =ఖ టీం 1,00,000/-రెండవ బహుమతి రఘు టీం 50,000/- గెలుపొందగా ట్రోఫీల దాత మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ లు జీ.ఖ. బిల్డర్స్ కోటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందో,అదే కెసిఆర్ స్ఫూర్తితోనే గద్వాలలో దీనచీ టెన్నిస్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని అన్నారు గత పది రోజుల నుంచి క్రికెట్ టోర్నమెంట్ ఎ లాంటి ఇబ్బంది లేకుండా విజయవంతం చేసిన సభ్యులను అభినందించారు క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు నియోజకవర్గంలో ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ వల్ల యువకుల మధ్య స్నేహబంధం పెరగడంతో పాటు ఆటల పట్ల పట్టుదల పెరుగుతోందని అన్నారు. విద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి అని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే, ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు,గెలిచాము అని గర్వపడవద్దు అని అన్నారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడి,ఓడిపోయినా ఓటమి వజయానికి నాందిగా భావించాలని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్ దుబన్న నరసింహులు మోహన్ యాదవ్ కమ్మరి రాము రామకృష్ణ బీచుపల్లి రాముడు వెంకటేష్ నాయుడు లక్ష్మారెడ్డి శ్రీరాములు శేఖర్ నాయుడు తిమ్మప్ప గొనుపాడు మాలిక్ అబ్రహం మహేష్ నాగరాజు పరుశరాముడు పీటి రవి నానిరెడ్డి రాజేష్ రాహుల్ జస్వంత్ దినకర్ మాలిక్ ఆంజనేయులు కృష్ణ అప్సర్ చాకలి శ్రీనివాసులు వీరేష్ రాజు మహేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# వడదెబ్బతో ఇద్దరు వృద్ధురాళ్ళ మృతి

**రాయికల్-మీడియా టుడే-మే 24:**
రాయికల్ మున్సిపాలిటీలో ఎండ తీవ్రత ఇద్దరు వృద్ధురాళ్లను బలితీసుకుంది. ఎనిమిదో వార్డుకు చెందిన శ్రీగద్దె భూమక్క (78) శనివారం వడదెబ్బతో ఇంట్లోనే కన్నుమూశారు. ఆమె నలుగురు కుమారుల్లో ఒకరు గతంలోనే మరణించగా...ఇద్దరు ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లారు. మరో కుమారుడు మానసిక వికలాంగుడు. కోడళ్లు సమీపంలోనే వేరే





ఇళ్లలో నివాసం ఉంటున్నారు. నిన్నటి నుంచి భూమక్క బయటకు రాకపోవడంతో కోడళ్లు ఇంట్లోకి వెళ్లి చూడగా ఆమె అప్పటికే మృతి చెంది ఉన్నారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. పట్టణంలోని పోచమ్మ వాడలో ఎద్దండి రాజవ్వ (85) అనే వృద్ధురాలు కూడా వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు



**రాయికల్-మీడియా టుడే-మే 24:**
రాయికల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాల సందర్భంగా ఆదివారం పోచమ్మ తల్లి కి బోనాల పండుగ ను ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు..మహిళలు ఇంటికో బోనం తో తరలివచ్చి అమ్మవారికి సమర్పించారు..ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ,మహిళలు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు నందయ్య ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**జగిత్యాల ప్రతినిధి**
జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి ఎన్ ఎస్ యు ఐ నుండి పిసిసి అధ్యక్షుడిగా తన రాజకీయ ప్రయాణంలో ఒక నిబద్ధత కలిగినటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనసులో మంచి స్థానాన్ని పొందగలిగారని మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల. వాని శ్రీనివాస్, ఏఎంసీ జగిత్యాల చైర్మన్ గడ్డం. నారాయణ రెడ్డి, మాజీ చైర్మన్ గిరి నాగ బూషణం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తమోహన్, పీసీసీ సెక్రెటరీ బండశంకర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం. రాజేష్, ఆడువాల. లక్ష్మన్, రవీందర్ రావు, పులి నరసయ్య, మహంకాళి రాజన్న, చాంద్ పాశ, కౌన్సిలర్ లు పాల్గొన్నారు

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026 కార్యక్రమం



**జగిత్యాల**
జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ప్రశిక్షణ శిబిరంలో ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర సంఘటన మహామంత్రి చంద్రశేఖర్ జి తో కలసి పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్. బోగ శ్రావణి ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటన మహామంత్రి చంద్రశేఖర్ జి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను ప్రతి కార్యకర్త ఆచరణలో పెట్టాలని సూచించారు. దేశాభివృద్ధి, సమాజ సేవలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఇవి దోహదపడతాయని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకత్వాన్ని కార్యకర్తలు అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యదర్శి భరత్, జిల్లా ఇంచార్జ్ గడ్డం శ్రీనివాస్, అభియాన్ ఇంచార్జ్ రంజిత్ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్. అనుపు రావు,పుదరి అరుణ,రాష్ట్ర ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ మరియు జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వడదెబ్బతో యువకుడు మృతి

**నేలకొండపల్లి మే 24 మీడియేట్ డే**
తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ తగిలి ఓ యువకుడు మృతి చెందిన విచారకర ఘటన కూసుమంచిమండల పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబానికి ఆసరాగా నిలవాల్సిన వ్యక్తి అకాల మరణం చెందడంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన దుంపల సాయిచరణ్ (31) కూలిపనులు చేస్తూ తన కుటుంబాన్నిపోషించ ుకుంటున్నాడు.గత రెండు రోజుల క్రితం జీవనోపాధి కోసంఎండ తీవ్రతను కూడా లెక్కచేయకుండా బయట పనులకు వెళ్లాడు. తీవ్రమైన ఎండలో తిరగడం వల్ల వడదెబ్బ తగిలి ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యాడు .కుటుంబసభ్యులు అతనికి చికిత్స అందించేందుకు



ప్రయత్నించినప్పటికీ,పరిస్థితి విషమించి ఆదివారం ఉదయం సాయిచరణ్ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు. ఇంటి పెద్ద, కుటుంబబాధ్యతలనుమోసే ఏకైక ఆధారమైన సాయిచరణ్ కండ్లముందే మరణించడంతో భార్యాపిల్లలు దిక్కుతోచని స్థితిలోకన్నీరు మున్నీరవు తున్నారు .యువకుడి అకాల మరణంతో గట్టుసింగారం గ్రామంలో ఒకేసారి విషాదఛాయలు అలుముకున్నాయి. వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలు, ప్రజలు మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులుకోరుతున్నారు.వడదెబ్బతో మృతి చెందిన సాయిచరణ్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకుని ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కుటుంబ సభ్యులు బంధువులు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా ఇంద్రేశం మున్సిపాలిటీ

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**పటాన్ చెరు ప్రతినిధి,. మీడియా టుడే, మే 24 :**
నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్ద కంజర్ల, చిన్న కంజర్ల, రామేశ్వరంబండ, ఐనోలు, ఇంద్రేశం, బచ్చు గూడెం వార్డులలో రూ.15 కోట్ల అంచనా చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను ఆదివారం ఉదయం స్థానిక మున్సిపల్ పాలకవర్గం తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ..ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని 5 మున్సిపాలిటీలలో ప్రజలు నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలలో సీసీ రోడ్లు, యూజీడీలు, పార్కులు, రక్షిత మంచినీరు అందించడానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు..పరిశ్రమల సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.

# రాష్ట్ర పీసీసీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పలు కార్యక్రమాలు



**నిజామాబాదు మే24 (మీడియా టుడే ప్రతినిధి):**
ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా నిజామాబాద్ డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆదేశాల మేరకు నిజామాబాద్ లో 60 డివిజన్లో వివిధ సేవా కార్యక్రమాలు , పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బొబ్బిలి రామకృష్ణ హాజరైనారు . నిజామాబాద్ నగరంలోని 60 డివిజన్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు, వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు అర్చనాలు అభిషేకాలు, రక్తదాన శిబిరాలు, చర్చిలలో ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమాలు, పండ్ల పంపిణీ కార్యక్రమాలు, నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాలు, రాగి జావా పంపిణీ కార్యక్రమం, ఫుడ్ పాకెట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం మరియు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ....రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి నిజామాబాద్ నగర కాంగ్రెస్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ పండగ నిలుస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ రాబోయే రోజుల్లో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని దేవుడు ఆయనకు ఆయు ఆరోగ్యాలు ప్రసాదించాలని కోరారు.

# తెలంగాణలో మారుతున్న వాతావరణం

**- మూడు రోజుల పాటు వర్షాలు, ఈదురుగాలులు**




**హైదరాబాద్**
నైరుతి రుతుపవనాల ప్రభావం.. పలు జిల్లాల్లో వర్ష సూచనలు । గంటకు 40--50 కి.మీ వేగంతో ఈదురుగాలుల హెచ్చరికతెలంగాణ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు క్రమంగా మారుతున్నాయి. ఒకవైపు ఎండలు కొనసాగుతుండగా.. మరోవైపు నైరుతి రుతుపవనాలు చురుకుగా ముందుకు సాగుతున్నాయి. ఈ ప్రభావంతో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు, ఉరుములు, ఈదురుగాలులు నమోదయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు. వాతావరణ శాఖ వివరాల ప్రకారం.. నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కొమరిన్ ప్రాంతం, నైరుతి--ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల వైపు మరింత ముందుకు సాగే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. దక్షిణ బీహార్ పరిసర ప్రాంతాల నుంచి జార్ఖండ్, ఒడిశా మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్ర తీరం వరకు ఉత్తర--దక్షిణ ద్రోణి కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టానికి సుమారు 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో తెలంగాణలో వాతావరణ మార్పులు చోటుచేసుకు ంటున్నాయని పేర్కొన్నారు.మూడు రోజుల వాతావరణ సూచన...ఆదివారం, సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా సాయంత్రం, రాత్రి వేళల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని హెచ్చరించారు.వర్షాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా ఉష్ణోగ్రతలు తగ్గినా.. రాష్ట్రవ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం ప్రస్తుత స్థాయిలోనే కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు.కొన్ని జిల్లాలకు వడగాల్పుల హెచ్చరిక...వర్షాల సూచనలు ఉన్నప్పటికీ.. రాష్ట్రంలోని కొన్ని ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద నిలబడకూడదని, ఈదురుగాలుల సమయంలో అవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. తగినంత నీరు తాగుతూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలని తెలిపారు.